తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
మంగళవారం
21 జనవరి 2025
పేజీలు : 8

## దేశానికి రైతు వెన్నెముక అన్నది నిజం చేసిన

# ప్రభుత్వం తమదే

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్లగొండ బ్యూరో,జనవరి 20, జనంసాక్షి**
దేశానికి రైతు వెన్నెముక అన్నది నిజం చేసి రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వం తమదేనని రాష్ట్రరోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.సోమవారం ఆయన నల్గొండ జిల్లా,తిప్పర్తి మండలం లో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు,శంకుస్థాపన చేశారు.ముందుగా మంత్రి తిప్పర్తి మండలం పర్సూరులో పిఎసిఎస్ భవనానిన్నీ ప్రారంభించారు.అంతేకాక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ ను ప్రారంభించారు.అనంతరం తిప్పర్తిలో పిఎసిఎస్ గోడౌన్ ప్రారంభించారు.నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.అలాగే డిసిసిబి నూతన భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతు దేశానికే వెన్నెముక అనే నానుడిని నిజం చేసేలా తమ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్నదని తెలిపారు.ఇందులో భాగంగా ఉచిత విద్యుత్తు,రైతు రుణమాఫీ చేశామని, ఈనెల 26 నుండి రైతు భరోసా కార్యక్రమాలను అమలు చేయనున్నదని చెప్పారు.దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి సమయంలో రైతులకు ఉచిత కరెంటు ఇవ్వడం జరిగిందని, మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో రుణమాఫీ చేశామని చెప్పారు.రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏకకాలంలో రైతులకు 2 లక్షల రుణమాఫీ చేశామని ,రెండు లక్షల కన్నా పైనున్న రైతుల రుణాలు కూడా మాఫీ చేస్తున్నామని,ఎంతోమంది కోపరేటివ్ బ్యాంకులో రుణాలున్న వారు కూడా ఇందులో ఉన్నారని తెలిపారు.ఈనెల 26 నుండి రైతు భరోసా కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని, ఇందులో భాగంగా వ్యవసాయ యోగ్యమైన భూములను గుర్తించి వారందరికీ రైతు రుణమాఫీ ఇస్తామని,వారం,పది రోజులలో రైతుల అకౌంట్లో ఈ డబ్బులు జమ కానున్నాయని ఆయన తెలిపారు.పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్రప్రభుత్వం 26 నుండి ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,ఇందిరమ్మ మిగతా9లో



## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు నిరంతరం కొనసాగుతాయి

◆పథకాలలో అర్హుల జాబితాలో పేర్లు లేని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు ◆నేటి నుండి నుండి నిర్వహించే గ్రామ సభల్లో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చు ◆రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డుల కై నిర్వహించనున్న గ్రామ సభలకు అన్నీ ఏర్పాట్లు పూర్తి చేయాలి ◆జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ బ్యూరో,జనవరి20,జనం సాక్షి**
రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుండి అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు నిరంతరం కొనసాగే పథకాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు.ఒకవేళ ఎవరైనా గతంలో ఈ పథకాలకి దరఖాస్తు చేసుకొని ఉండి,అర్హుల జాబితాలో పేర్లు లేనట్లయితే ఆందోళన పడాల్సిన అవసరం లేదని,నేటి నుండి 24 వరకు నిర్వహించనున్న గ్రామ సభలలో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె స్పష్టం చేశారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఆమె కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా అధికారులతో గ్రామ సభల నిర్వహణ విషయమై ఆమెమాట్లాడుతూ...గ్రామ సభలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్యను ఆదేశించారు. షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాలలో గ్రామసభలు నిర్వహించే విషయాన్ని టాం టాం చేయించాలని ఆదేశించారు. ముఖ్యంగా గ్రామ సభలలో టెంటు, కుర్చీలు, తాగునీరు,పరిసరాలను శుభ్రత,ప్రజా పాలన గ్రామసభలు పేరుతో గ్రామసభలు నిర్వహించాలని,అవసరమైన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, స్టేషనరీ,ఇతర సామాగ్రి సిద్ధంగా ఉంచుకోవాలని,అలాగే ఆయా పథకాల కింద అర్హులైన జాబితా కాపీలు సిద్ధంగా ఉంచుకోవాలని, గ్రామసభలలో ఈ అన్ని పనుల బాధ్యత ఎంపీఓలపై ఉందని చెప్పారు.అన్నీ పథకాలకు సంబంధించి టాకింగ్ పాయింట్స్ ను అలాగే, మిగతా9లో

## గ్రామసభలను షెడ్యూల్ ప్రకారం

# నిర్వహించాలి

**గ్రామసభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి**

**అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యం**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**




**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
నేటి నుంచి ఈ నెల 24 వరకు గ్రామ సభలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రాంబాబుతో కలిసి జిల్లాలోని ఆర్డీవోలు, తహశీల్దార్లు,ప్రత్యేక అధికారులు,మండల ప్రత్యేక అధికారులు, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ సెక్రెటరీలతో వెబెక్స్ మిగతా9లో

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇండ్లు ఇవ్వాలి : బిఆర్ఎస్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 20 (జనం సాక్షి) :
అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇండ్లు లేని నిరుపేదలకు అందరికీ ఇండ్లు ఇవ్వాలని బి ఆర్ ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. పట్టణ శాఖ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి అనంతరం భువనగిరి మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏవి కిరణ్ కుమార్, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు ఖజా అజిముద్దీన్, దిడ్డికాడి భగత్, పంగరెక్క స్వామి నాయకులు ఇట్టబోయిన గోపాల్, చేన్న మహేష్, కుశంగల రాజు, తుమ్మల పాండు, కో ఆప్షన్ సభ్యులు అఫ్జల్ నాయకులు బర్రె రమేష్, తాడూరు బిక్షపతి, ఇక్బాల్ చౌదరి, కాజం, బబ్లు, ఇస్మాయిల్ కాలేరు లక్ష్మణ్ సుభాష్, రహీం, నయీమ్, శాగంటి నరసింహ, నితీష్, సూరజ్, సైదులు పాల్గొన్నారు.



## నేటి నుంచి గ్రామపంచాయతీలలో

# గ్రామసభలు

**రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా,**

**ఇందిరమ్మ ఆత్మీయ భరోసా**

**జనవరి 21 నుండి 24 వరకు గ్రామ సభలు**

**గ్రామ సభలలో లబ్ధిదారులు ఎంపిక**

మర్రిగూడ, జనవరి 19,( జనంసాక్షి)
మర్రిగూడ మండలంలో జనవరి 21 నుండి 24 వరకు అన్ని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,నాలుగు పథకాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఎంపిక జరుగు గ్రామ సభలకు గురించి సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం మర్రిగూడలో సాయంత్రం పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది టీం లీడర్లతో సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మర్రిగూడ తాసిల్దార్ బక్క శ్రీనివాస్, ఎంపీడీవో మునయ్య, ఎంఈఓ బిట్టు శ్రీనివాస్, వ్యవసాయ అధికారి హేమలత, ఇన్చార్జి ఎపిఓ వివేక్ పాల్గొన్నారు.




## సిపిఎం రాష్ట్ర మహాసభలు పోస్టర్ లు ఆవిష్కరణ..

**చింతపల్లి జనవరి 20(జనంసాక్షి)**
సంగారెడ్డి లో జరిగే సిపిఎం రాష్ట్ర నాలుగో మహాసభలు జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారీ ఐలయ్య తెలిపారు. చింతపల్లి మండల కేంద్రంలో సోమవారంసిపిఎం రాష్ట్ర మాసభల పోస్టర్ను అయన ఆవిష్కరించి మాట్లాడుతూ. సిపిఎం నాల్గవ మహాసభలు సంగారెడ్డి పట్టణంలో ఈ నెల 25 నుంచి 28 వరకు 4 రోజుల పాటు జరగనున్నట్టు తెలిపారు. ఈ మహాసభలలో గత మూడు సంవత్సరాలలో ప్రజా సమస్యలపై సిపిఎం చేసిన పోరాటాలను సాధించిన విజయాలను చర్చించి రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం చేయవలసిన పోరాటాలకు రూపకల్పన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్, మండల కార్యదర్శి వుడుగుండ్ల రాములు, మండల కమిటీ సభ్యులు పోలే యాదయ్య,అమృతాచారి, ఎండి సర్దార్,పెద్దయ్య,ఎల్లంకి సైదులు, జావిద్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు నిరంతరం కొనసాగుతాయి

ఆయా పథకాల కింద అర్హుల జాబితాను గ్రామ సభలో ప్రజలకు చదివి వినిపించి గ్రామసభ ఆమోదం పొందాలని అన్నారు.గ్రామసభల లో తీర్మానం నమోదు చేయడం,అలాగే ఆ తీర్మానాలన్నింటినీ భద్రపరిచే బాధ్యత డేటా ఎంట్రీ ఎంపిడిఓ బాధ్యత అని స్పష్టం చేశారు.గ్రామ సభల సందర్భంగా ఆయా పథకాల కింద ప్రజలు ఎలాంటి దరఖాస్తులు ఇచ్చినా గ్రామసభల బృందాలు స్వీకరించాలని,ఈ విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని దరఖాస్తులను స్వీకరించాలని దేశించారు.రైతు భరోసా పథకంలో భాగంగా గ్రామ సభలలో వ్యవసాయ యోగ్యం కానీ,అర్హతలేని జాబితాను చదివి వినిపించాలని చెప్పారు.అలాంటి వాటిపై ఏవైనా అభ్యంతరాలు వచ్చినట్లయితే నమోదు చేసుకొని గ్రామసభ తీర్మాణం మేరకు చర్యలు తీసుకోవాలన్నారు.రేషన్ కార్డులకు సంబంధించి కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను ఎంపీడీవో లాగిన్ ద్వారా జిల్లా స్థాయికి, తద్వారా రాష్ట్ర స్థాయికి పంపించాలని,ఇదివరకే ఉన్న రేషన్ కార్డులలో కొత్తగా పేర్లను జోడించేందుకు తహసిల్దారు లాగిన్ ద్వారా డిఎస్ఓ,జిల్లా కలెక్టర్ నుండి రాష్ట్రస్థాయికి పంపించాల్సి ఉంటుందనిచెప్పారు.జిల్లాలో పేర్ల జోడింపుకు సుమారు 77000 దరఖాస్తులు లాగిన్ లో ఉన్నాయని,వీటన్నింటిని గ్రామసభలలో చదివి వినిపించి ఒకవేళ ఎవరైనా లేనట్లయితే గ్రామసభ ఆమోదంతో అలాంటి పేర్లు తీసివేయాలని చెప్పారు.అలాగే రేషన్ కార్డుల కోసం ఎవరైనా దరఖాస్తు ఇస్తే తీసుకోవాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద అర్హుల జాబితాను గ్రామ సభలో చదివి వినిపించాలని,ఇందులో ఇల్లు నిర్మించుకునేందుకు జాగా ఉండి అర్హత ఉన్న వారి జాబితా,జాగా లేక ఇందిరమ్మ ఇల్లు పొందేందుకు అర్హత ఉన్న వారి జాబితాలను వేరువేరుగా చదివి వినిపించాలని చెప్పారు.ఎవరైనా ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు ఇస్తే స్వీకరించాలని చెప్పారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రాష్ట్రస్థాయి నుండి వచ్చిన అర్హుల జాబితాను చదివి వినిపించాలని, ఒకవేళ ఈ పథకం కింద అర్హుల జాబితాలో పేర్లు ఉండి ఎవరికైనా భూమి ఉన్నట్లు తెలిసి అభ్యంతరాలు వస్తే ఆభ్యంతరాలను స్వీకరించి పది రోజుల్లో వాటిని పరిష్కరించే విధంగా చర్యలుతీసుకోవాలన్నారు.ప్రజావాణి ద్వారా స్వీకరించినదరఖాస్తులన్నింటిని సకాలంలో పరిష్కరించాలని, పెండింగ్లో ఉంచొద్దని,జిల్లా స్థాయి ఫిర్యాదులు జిల్లా స్థాయిలో పరిష్కరించాలని, ఒకవేళ రాష్ట్ర స్థాయికి పంపించేవి రాష్ట్ర స్థాయికి పంపించాలని చెప్పారు.అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామసభలను పకడ్బందీగా నిర్వహించేందుకు ముందుగా అన్ని బృందాలకు వెంటనే శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని,గ్రామ సభలలో కొత్త దరఖాస్తులను స్వీకరించేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని,గ్రామ సభల సందర్భంగా అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి గ్రామ సభల నిర్వహణలో ఏలాంటి ఒడిదుడుకులు లేకుండా నిర్వహించాలని చెప్పారు.ప్రత్యేక కలెక్టర్ నటరాజ్,డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, గృహ నిర్మాణ పిడి రాజ్ కుమార్,డిఎస్ ఓ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు ఉన్నారు.కాగా ఈ సోమవారం105 మంది దరఖాస్తుదారులు వారి ఫిర్యాదులను సమర్పించారు.

## గిరిజన ఉపాధ్యాయురాలికి సన్మానం..



**సంస్థాన్ నారాయణపురం (జనంసాక్షి):**
నారాయణపురం మండలంలోని పోర్లగడ్డ తండాకు చెందిన కొర్ర చందన గురుకుల పిజిటి ఉద్యోగానికి ఎంపికైంది.బంజారా ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించిన కొర్ర చందానను అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ప్రేమ్ సింగ్, డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ సురేష్ నాయక్, అసోసియేషన్ సభ్యులు వాంకుడోత్ భాన్సీలాల్, ఆంగోతు శంకర్ నాయక్, లచ్చిరామ్ నాయక్, కోర్ర జగ్రామ్, బద్యా నాయక్ పాల్గొన్నారు.

## తెలంగాణలో అప్రకటిత ఎమర్జెన్సీ పరిస్థితులు కనిపిస్తున్నాయి

**గుర్రంపోడు మండలం జనవరి:20 (జనంసాక్షి)**
తెలంగాణలో అప్రకటిత ఎమర్జెన్సీ పరిస్థితులు కనిపిస్తున్నాయని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రేపు నల్గొండలో జరగనున్న రైతు మహా ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. "రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారు. ప్రతిపక్షం చేస్తున్న ధర్నాకు అనుమతి నిరాకరణ ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమే అని పాశం గోపాల్ రెడ్డి ఆరోపించారు.కృష్ణా, గోదావరిలో నీటిసమృద్ధి ఉన్నా, రైతులకు అవసరమైన నీటిని అందించలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉందని తెలిపారు. "బీఆర్ఎస్ పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని ప్రభుత్వం అడ్డుకుంటోంది. రైతు భరోసా, రుణమాఫీ విషయంలో ప్రభుత్వం రైతులను మోసం చేసిందని విమర్శలు చేశారు. "ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా, ఎంత అడ్డుకున్నా రేపటి దీక్ష కొనసాగుతుంది. ఇది మా హక్కు. రైతుల పక్షాన నిలబడటం ప్రజాస్వామ్యంలో ప్రతి పార్టీ హక్కు," అని పాశం గోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. రైతులను మోసం చేసినందుకు బీఆర్ఎస్ పార్టీ ఈ దీక్షలను నిర్వహిస్తుందని, ప్రజలు కూడా శాంతియుతంగా వీటిలో భాగస్వాములు అవుతారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే రైతు మహా ధర్నాకు అనుమతి ఇచ్చి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు.



## మాస్తిన్ కులాన్ని ప్రభుత్వం గుర్తించి అన్ని హక్కులను కల్పించాలి

**కుల ధ్రువీకరణ తహసీల్దార్ ద్వారా మంజూరు చేయాలి**

**మాస్టిన్ కుల రాష్ట్ర అధ్యక్షులు నాగిల్లి నర్సయ్య డిమాండ్ ..**



**కోదాడ,జనంసాక్షి:**
వెనుకబడిన మాస్టిన్ కులాన్ని ప్రభుత్వం గుర్తించి అన్ని హక్కులను కల్పించాలని, మాస్టిన్ కుల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేస్తున్నామని మాస్తిన్ కుల రాష్ట్ర అధ్యక్షులు నాగిళ్ల నరసయ్య డిమాండ్ చేశారు. ఇటికల మధు అధ్యక్షతన మంగళవారం కోదాడ పట్టణంలోని సాలార్జంగ్ పేటలో కోదాడ మండల మాస్టిన్ కుల నూతన కమిటీ ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... వెనుకబడిన మా కులం హక్కులను ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని, కనీసం కుల ధ్రువీకరణ పత్రం కూడా మండల కేంద్రంలోని తాహసిల్దార్ ద్వారా కాకుండా ఆర్డిఓ ద్వారా ఇవ్వడం సమంజసం కాదని అన్నారు. గత కొంతకాలంగా హక్కుల కోసం పోరాడుతున్నామని అదే ధోరణిని ప్రదర్శించేందుకు పూర్తిస్థాయిలో రాష్ట్రవ్యాప్తంగా కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కమిటీల ఏర్పాటు ముగిసిన అనంతరం ఈనెల 25వ తారీఖున కరీంనగర్లో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నామని ఈ బహిరంగ సభ ద్వారా మా సత్తా ఏంటో చాట్ చెప్తామన్నారు. మండల కమిటీలో స్థానం లేనివారు రాష్ట్ర కమిటీ లో తప్పనిసరిగా స్థానం కల్పిస్తామని, ప్రతి కుల బంధువులు బహిరంగ సభకు హాజరై విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. అనంతరం నూతనంగా ఏర్పాటైన మండల కమిటీ అధ్యక్షులు నాగేల్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు దర్శనం వెంకటేశ్వర్లు, కోశాధికారి నాగిళ్ల దానేలు, ప్రధాన కార్యదర్శి ఇటికాల అబ్రారాము, కార్యదర్శి సులోమాన్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఇటుకల నాగరాజు, నాగిల్లి గోపి, నాగిల్లి చిరంజీవి, ఇటుకల రవి, రాముడు, ఎంకన్న, చిన్నోడు, తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ పోలీస్ స్టేషన్ వద్ద గందరగోళం

**సేవాలాల్ సేన నాయకుల ధర్నా**

**పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చిన డిఎస్పీ**

**ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించిన డిఎస్పీ**

**పాల్వంచ, జనవరి 20 (జనంసాక్షి) :** పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఆదివారం రాత్రి గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఈనెల 16న వచ్చిన కిడ్నాప్ ఫిర్యాదు మేరకు పోలీసులు గుర్తించి వారిని స్టేషన్ కు తీసుకురావడం జరిగింది. కిడ్నాప్ కేసు విషయంలో నిందితుడిగా ఉన్న అబ్బాయిని ట్రేస్ ఔట్ చేసిన పోలీసులు ఆదివారం సాయంత్రం స్టేషన్ కు తీసుకు వచ్చారు. దీంతో అబ్బాయి తరఫున మొత్తం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సేవాలాల్ సేన నాయకులు వందల సంఖ్యలో వచ్చి పోలీస్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించి నినాదాలతో హోరెత్తించారు. హుటాహుటిన అప్రమత్తమైన పాల్వంచ డివిజన్ పోలీసులు పరిసర కొత్తగూడెం పోలీస్ బలగాలను పిలిపించి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్ చొరవ తీసుకొని ఇరు వర్గాలతో చర్చించి వారి కుటుంబ సభ్యులు, పెద్దమనుషులు, అబ్బాయి అమ్మాయితో ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ సతీష్ మాట్లాడుతూ: ఈనెల 16వ తేదీన అమ్మాయి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడం జరిగిందన్నారు. వారిని గుర్తించి ఈరోజు పట్టణ పోలీస్ స్టేషన్ కు తీసుకు వచ్చి విచారించగా అమ్మాయి కొద్ది సేపు నేను ఇష్టపూర్వకంగా వెళ్లానని, కొద్దిసేపు నాకు ఆ



అబ్బాయి ఇష్టం లేదని బలవంతంగా తీసుకు వెళ్ళారు అని చెప్పింది అని తెలిపారు. ఇద్దరూ కూడా మేజర్లు అని అమ్మాయి చెప్పిన విషయాన్ని పరిగణనలోకి తీసుకొని ఇద్దరినీ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచడం జరుగుతుందని డిఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ సుమన్, రాఘవయ్య, కొత్తగూడెం ఎస్సైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల గుర్తింపునకు గ్రామసభలు : ఎంపిడిఓ తిరుమలస్వామి

మాడ్గులపల్లి జనవరి 20 (జనంసాక్షి): తెలంగాణరాష్ట్రప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ గృహాలు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పథకాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించడం కోసం మండల పరిధిలోని 28 గ్రామ పంచాయతీలలో ఈనెల 21 నుండి 24వరకు ప్రత్యేక గ్రామ సభలను నిర్వహించ నున్నట్లు మాడ్గులపల్లిమండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి కే. తిరుమల స్వామి తెలిపారు. ఈనెల 21నుంచి నిర్వహించే గ్రామసభల పర్యవేక్షణ కుగానుగ్రామపంచాయతీ కిఒకప్రత్యేకఅధికారినినియమించినట్లు ఆయన తెలిపారు. గ్రామ పంచా యతీలకు కేటాయించిన

**ప్రత్యేక అధికారుల వివరాలు:**

కేశవపురం - ఏపీఎం చంద్రశేఖర్, మాచనపల్లి - ఎంపీడీఓ కే. తిరు మలస్వామి,గోపాలపురం- ఎంఇఓ సిహెచ్. వెంకటమ్మ, కన్నేకల్- తహసిల్దార్ ఎస్.సురేష్,గ్యారకుంట పాలెం - ఎంపీఓ టి.సంగీత, అభంగా పురం - ఏపీఓ నంద్యాల శ్రీనివాస్ రెడ్డి, దాచారం- ఎంఏఓ ఎన్. శివ కుమార్,ఈనెల22న ధర్మపురం - ఎంఈఓ సిహెచ్. వెంకటమ్మ, చెర్వుపల్లి- ఎంపీఓ సంగీత, కొత్తగూడెం-ఎంపీడీఓ తిరుమలస్వామి,మాడ్గులపల్లి- తహసిల్దార్ సురేష్, నారాయణ పురం-ఏపీఓ నంద్యాల శ్రీనివాస్ రెడ్డి, గజలాపురం - ఏపీఎం చంద్రశేఖర్, పూసలపాడు ఎంఏఓ శివరామకు మార్, ఈనెల 23న కుక్కడం - ఎంపీఓ సంగీత,గండ్రవానిగూడెం- ఎంపీడీఓ తిరుమల స్వామి,ఇస్కబావి గూడెం - ఎంఈఓ సిహెచ్.వెంకటమ్మ, సీత్యతండా- ఏపీఓ నంద్యాల శ్రీనివాస్ రెడ్డి,బొమ్మకల్- ఏపిఎం చంద్రశేఖర్,కల్వలపాలెం- ఎంఏఓ శివరామకుమార్,ఆగామోత్కూర్ - తహసిల్దార్ సురేష్, ఈనెల 24 న ఇందుగుల - తహసిల్దార్ ఎస్ సురేష్, చిరుమర్తి- ఎంపీఓ సంగీత, గుర్రప్పగూడెం- ఎంపీడీఓ తిరుమలస్వామి, పోరెడ్డిగూడెం - ఎంఈఓ సిహెచ్ వెంకటమ్మ, భీమన పల్లి - ఏపీఎం చంద్రశేఖర్,తోపుచర్ల - ఎంఏఓ ఎన్.శివరామ కుమార్, పాములపాడు- ఏపీఓ నంద్యాల శ్రీనివాస్ రెడ్డి, లను నియమించడం జరిగిందన్నారు.నాలుగు పథకాలకు గ్రామ సభలలో సంబంధిత శాఖల అధికారులు అర్హులైన లబ్ధిదారుల జాబితాను వెల్లడించడం జరుగుతుందన్నారు. ఉదయం 9:30 నుండి, సాయంత్రం 4:30 వరకు గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణం లో జరిగే గ్రామసభలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.





## ఆర్టిజెన్స్ రిలే నిరాహార దీక్షలు

**పాల్వంచ, జనవరి 20 (జనంసాక్షి) :** రాష్ట్ర విద్యుత్ రంగాల్లో పనిచేస్తున్నటువంటి ఆర్టిజన్ కార్మికుల విద్యా అర్హతను బట్టి స్టాండింగ్ ఆర్డర్స్ రద్దుచేసి ఎబిఎస్ఇబి రూల్స్ అమలు చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్రంలో ఉన్నటువంటి 20 వేల మంది ఆర్టిజన్స్ రిలే నిరాహార దీక్షలు నిర్వహించడం జరిగింది. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కెటిపిఎస్, టివిఎసి జెఎసి ఆధ్వర్యంలో కెటిపిఎస్ అంబేద్కర్ సెంటర్ నందు ఆర్టిజన్స్ రిలే నిరాహారదీక్షలు సోమవారం ప్రారంభించారు. ఈ రిలే నిరాహార దీక్షల అనంతరం యాజమాన్యం ఆర్టిజన్ల న్యాయమైన డిమాండ్ చర్చల ద్వారా సఫలం చేయని యెడల ఫిబ్రవరి 3 నుండి 13 వరకు జిల్లాల పర్యటనను మరియు 20న చలో విద్యుత్ సౌద కార్యక్రమాన్ని నిర్వహించి ఆర్టిజన్స్ తరుపున ప్రభుత్వాన్ని యాజమాన్యాన్ని మా యొక్క డిమాండ్లను నెరవేర్చే వరకు మా పోరాటం ఆగదని అన్నారు.

## ప్రొఫెసర్ హరగోపాల్, లక్ష్మణ్‌ల అరెస్టులను ఖండించిన పౌరహక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు



**పాల్వంచ, జనవరి 20 (జనంసాక్షి) :** నాగర్ కర్నూల్ జిల్లా మైలారం గ్రామంలో గుట్టధ్వంసం చేయడానికి వ్యతిరేకంగా గ్రామస్తులు చేపట్టిన రిలేనిరహార దీక్షలకు మద్దత్తుగా సంఘీభావం తెలపడానికి వెళు తున్న ప్రొఫెసర్ హరగోపాల్ మరియు గడ్డం లక్ష్మణ్ లను వెల్దండ పోలీసులు అరెస్ట్ చేయడాన్ని పౌరహక్కుల సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ఎస్ ఉపేందర్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. పర్యావరణ విద్వంసం ఆపాలని మైలారం అడవిగుట్ట త్రవ్వకాలు నిలిపివేయాలని గ్రామ ప్రజల జీవించేహక్కు ప్రమోదంలో పడుతుందని, శాస్త్రవేత్తలు చెబుతున్న కానీ ప్రభుత్వం పెడచెవిన పెడుతుందన్నారు. మైనింగ్ కి సంభందించి ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా మైనింగ్ చేయడానికి వీలు లేదు అని చట్టాలు చెబుతున్నప్పటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎంఎల్ఏ వంశీకృష్ణ లు కలిసి అక్రమానికి పాల్పడుతున్నారు అని అన్నారు. వెంటనే అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయాలని పౌరహక్కుల సంఘం డిమాండ్ చేశారు.



## పి ఆర్ టి యు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఐడి కార్డులు అందజేత..

**సంస్థాన్ నారాయణపురం. (జనంసాక్షి):** నారాయణపూర్ మండల ఉపాధ్యాయులకు ఐడి కార్డ్స్ పంపిణీ కార్యక్రమం శనివారం నాడు పి ఆర్ టి యు టి ఎస్ నారాయణపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి ఐడి కార్డులను పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి చేతుల మీదుగా ఉపాధ్యాయులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి, యాదాద్రి జిల్లా అధ్యక్షులు కుంట్ల అమరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గడసంతుల మధుసూదన్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రామేశ్వర్, ప్రధాన కార్యదర్శి ఆనంద్,ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు కోమటిరెడ్డి నర్సింహా రెడ్డి, మాజీ అధ్యక్షులు జాలిగామ రామ్మోహన్, నారాయణపూర్ మండల విద్యాధికారి గోలి శ్రీనివాసులు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఉదయ, వేణుగోపాల్ , సురేందర్ రెడ్డి ఉష, పి ఆర్ టి యు టీఎస్ నారాయణపూర్ మండల శాఖ అధ్యక్షులు నంద్యాల చలపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి దోర్నాల రాము, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కాలం అనిల్ కుమార్ రెడ్డి మరియు రాష్ట్ర జిల్లా మండల బాధ్యుల, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పాఠశాలకు కంప్యూటర్, ప్రింటర్ బహూకరించిన పూర్వ విద్యార్థులు..

- ఒక చెట్టుకు పూసిన పువ్వులం కాదు.ఒక తల్లి కడుపున పుట్టిన బిడ్డలము కాదు..
- అయినా ఆత్మీయనురాగాలను పంచుకున్న మా బంధం స్నేహబంధం..
- ఇన్ని సంవత్సరాలకు గెట్ టుగెదర్ కార్యక్రమం నిర్వహించుకోవడం సంతోషంగా ఉంది..



దేవరకొండ, జనవరి 20 (జనంసాక్షి) దేవరకొండ పట్టణంలోని స్థానిక జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాలలో 1981-82 సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాలకు మేము స్నేహితులందరము కలిసి చదువుకున్న పాఠశాలలో ఈ గెట్ టు గెదర్ ప్రోగ్రాం నిర్వహించుకోవడం, పాత రోజులను, సంతోషకరమైన, బాధాకరమైన, విషయాలను, గుర్తుచేసుకొని మాట్లాడు కోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఈ సందర్భంగా తాము చదివిన పాఠశాల అభివృద్ధి కొరకు పూర్వ విద్యార్థులందరూ కలిసి 55 వేల రూపాయలు విలువ గల కంప్యూటర్ మరియు ప్రింటర్ విరాళంగా అందించి తమ దాతృత్వాన్ని చాటారు.ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయు రాలు బేరి రెబక మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతనం లోనే ఉంటాయని,ఇక్కడ చదవిన విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి అత్యున్నత స్థానాల్లో స్థిరపడ్డారని, ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలని, తల్లి,దండ్రులను అత్త,మామలను గౌరవించి వారి ఆశీస్సులను ఎప్పుడు పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయు రాలు బేరి రెబక, జూనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చారిత్రాత్మక మైన గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి..

**• డిసిసి ఉపాధ్యక్షుడు మందు గుల బాలకృష్ణ**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామసభల ద్వారా తెల్ల రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా పథకాలను ప్రజలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎలాంటి అపోహలకు గురికాకుండా అర్హులైన పేదలందరూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న ఇట్టి సంక్షేమ పథకాలను సద్వినియోగపరచుకొ వాళ్లని సమావేశంలో చెప్పడం జరిగింది. ఇప్పుడు కొత్త రేషన్ కార్డులో పేర్లు రానివాళ్లు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని. ప్రభుత్వం మంత్రులు పదేపదే చెప్పుచున్నారని ముఖ్యమంత్రి గౌరవ శ్రీ వెనుముల రేవంత్ రెడ్డి గారు మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి ఆదేశాలను పాటిస్తూ దారిద్ర రేఖకు దిగువన ఉన్న పేద కుటుంబాలు గ్రామ సభల ద్వారా ఈ నాలుగు గ్యారెంటీ పథకాలను లబ్ధి పొందాలని అధికారులకు సహకరిస్తూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు .దీన్ని ప్రజలు గమనించి అర్థము చేసుకొని ప్రభుత్వానికి సహకరించాలని, పథకాలను సద్వినియోగ పరుచుకోవాలని, కోరనైనది. సంక్షేమ పథకాల లో లబ్ధిదారుల లిస్టులో పేర్లు రానివారు ఈ నాలుగు గ్యారెంటీలకు గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించిందని ప్రజలు రైతులు గమనించి దరఖాస్తు చేసుకోవాలని పత్రికాముఖంగా మీకు తెలియపరుస్తున్నాము. అసత్య ప్రచారాలను నమ్మవద్దని ప్రభుత్వ అధికారుల దగ్గరికి వెళ్లి గ్యారెంటీ పథకాలను పొందే విధంగా కృషి చేస్తామని, అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి ఏపూరి సతీష్ మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జక్కిడి బాల్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు వడ్త్యా జగ్రం, పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ, మాజీ సర్పంచ్ సరిపల్లి సత్యనారాయణ, ఈద శంకరయ్య, రేవనపల్లి బిక్షపతి, వడ్త్య రాజు, మహేశ్వరం విగ్నేశ్వర్, ఉప్పల రాజయ్య, రాస మల్ల గాలయ్య, మెంగ యాదయ్య ,ఎండి ముత్తుజ, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సంతు సేవాలాల్ మందిరం,బంజారా భవన్ కు భూమి కేటాయించాలి..

**•ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కి వినతి**



**సంస్థాన్ నారాయణపురం: (జనం సాక్షి):** మండల కేంద్రంలో శ్రీ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ మందిర్, బంజారా భవన్ కు 2 ఎకరాల భూమి కేటాయించలని బంజారా సేవ సంఘాం జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కరెంటోతూ బిక్షపతి నాయక్,మండల కాంగ్రెస్ నాయకులు కరెంటోతూ శ్రీరామ్ నాయక్ లు సోమవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. గతంలో సేవాలాల్ జయంతి సందర్బంగా మందిరం,బంజారా భవన్ కు భూమి కేటాయిస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే కు గుర్తు చేశారు.మండలం లో 28 తండాలు. 15000 వేల లంబాడా జనాభా ఉందని సేవాలాల్ గుడి కి,బంజారా భవన్ కు భూమి కేటాయింపు చేయాలనీ ఎమ్మెల్యే ను కోరారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి జిల్లా కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడి భూమి కేటాయింపునకు చర్యలు తీసుకోవలని కోరారు.లెటర్ వ్రాసారు. ఎమ్మెల్యే ను కలిసి న వారిలో పలువురు బంజారా నాయకులు ఉన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వాలి..

**సంస్థాన్ నారాయణపురం. (జనంసాక్షి ):** సంస్థాన్ నారాయణపురం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నారాయణపురం మండల సమితి ఆధ్వర్యంలో అర్హులైనటువంటి ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజా పాలనలో మండలంలోని చాలామంది అర్హులైన వారు రేషన్ కార్డులు కావాలని, వేల సంఖ్యలో దరఖాస్తు చేసుకున్నారని, కానీ ఇటీవల గ్రామాలలో సర్వే బృందం కొంతమంది పేర్లతో సర్వే చేస్తున్నారని, పేర్లు రాణి ప్రజలు ఆందోళనకు గురవుతున్నారని, అన్నారు. రేపటి నుంచి జరిగే అన్ని గ్రామ సభలలో చర్చించి, అక్కడే లబ్ధిదారుల జాబితాను తయారు చేసి ఆమోదం తీసుకొని కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని, అదేవిధంగా రైతు భరోసా కూడా అర్హులైన రైతులందరికీ వర్తింపజేయాలని, వెంచర్లు ఫార్మ్ ల్యాండ్,గుట్టలను సమర్థవంతంగా గుర్తించి గ్రామసభ ఆమోదం తెలిపిన తర్వాతే లిస్ట్ తయారు చేయాలని సిపిఐ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చన గోని గాలయ్య, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి చిలువేరు అంజయ్య, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కలకొండ సంజీవ, సిపిఐ మండల సహకార దర్శి పొట్ట శంకరయ్య, రైతు సంఘం నాయకులు పల్లె మల్లారెడ్డి తదితర సిపిఐ నాయకులు పాల్గొన్నారు.




# పోగొట్టుకున్న మొబైల్స్ ను బాధితులకు అప్పగించిన పోలీసులు..

తుంగతుర్తి జనవరి 20 (జనం సాక్షి)
అజాగ్రత్తతో పోగొట్టుకున్న సెల్ ఫోన్ లను కనిపెట్టి సంబంధిత బాధితులకు సోమవారం వారి యొక్క ఫోనులను పోలీస్ స్టేషన్లో పోలీసులు అందజేశారు. తుంగతుర్తి సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గురు వ్యక్తులు మొబైల్ ను పోగొట్టుకోవడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు . దీంతో తుంగతుర్తి సీఐ డి శ్రీను మరియు తుంగతుర్తి ఎస్సై ఆర్ క్రాంతి కుమార్ అట్టి మొబైల్ ను సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ట్రెస్ చేసి బాధితులకు అప్పగించినారు ఇప్పటివరకు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా మొత్తం 21 మొబైల్స్ ట్రేస్ చేసి బాధితులకు అప్పగించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ తమ సర్కిల్ పరిధిలో ఎవరిదైనా మొబైల్ పోగొట్టుకున్నా, దొంగలించబడినా వేంటనే పోలీసులకు ఫిర్యాదు చేస్తే త్వరగా మొబైల్స్ ని ట్రేస్ చేయవచ్చు అని తెలిపినారు. ఈ సందర్భంగా పోలీసులకు బాధితులు ధన్యవాదాలు తెలిపారు.

**బంజారా ఎంప్లాయిస్ అసోసియేషన్ నారాయణపురం ఆధ్వర్యంలో**

# నేషనల్ జ్యూరీకి ఎంపికైన ఉపాధ్యాయుడికి ఘన సన్మానం..




**సంస్థాన్ నారాయణపురం (జనంసాక్షి)**
రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు,ఈ విద్యా సంవత్సరం రాష్ట్రము నుండీ నేషనల్ జ్యూరీ కి ఎంపికైన సందర్భంగా ఉపాధ్యాయుడు ఉదావత్ లచ్చిరాం కు ఆదివారం నారాయణపురం రైతు వేదికలో జగిన బంజారా ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనంలో హార్టికల్చర్ రాష్ట్ర డైరెక్టర్ ప్రేమ్ సింగ్, గిరిజన ఎంప్లాయిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ సురేష్, అసోసియేషన్ నాయకులు కరంటోతు సురేష్ నాయక్,ఆన్గోత్ మధు నాయక్, కేలోతు మోహన్ నాయక్,అంగోత్ శంకర్ కుమార్ నాయక్ , బన్సీలాల్, జగ్రాం నాయక్,బాగ్య నాయక్,తులసిరామ్ నాయక్ తదితరులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...చిన్న వయస్సులో లచ్చీరాం సోషల్ సర్వీసులోనూ,ఉపాధ్యాయ వృత్తిలో మరియు సంఘం పరంగా అందించిన సేవలలో మంచి గుర్తింపును సంపాదించుకోవడం బంజారా జాతికి గర్వకారణమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బంజారా ఉద్యోగస్తులు మరియు రిటైర్ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** మైనర్లకు వాహనాలు ఇచ్చి తల్లిదండ్రులు, స్నేహితులు ఇబ్బందులకు గురి కావద్దని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు.రోడ్డు భద్రత మాసో త్సవాల్లో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు ఇవ్వడంతో అతి వేగంగా డ్రైవింగ్ చేయడం వల్ల తరుచుగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ డ్రైవింగ్ పై దృష్టిపెట్టి వాహనాలు నడపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వాహనదారులు, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అవంతిపురం గ్రామ కార్యదర్శి పై విచారణ జరపాలి..



**మిర్యాలగూడ, జనవరి 20 (జనం సాక్షి) గ్రామపంచాయతీ నిధులను దుర్వినియోగం చేస్తూ అవినీతి అక్రమాలకు** పాల్పడుతున్న మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామ కార్యదర్శి సోమిరెడ్డి గాయత్రి పై తగు చర్యలు తీసుకోవాలని అవంతిపురం గ్రామ వాసులు సోమవారం నల్గొండ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయితీ నిధులను సొంత ప్రయోజనాలకు వాడుకోవడంతోపాటు అక్రమ లేఔట్లను ప్రోత్సహిస్తూ గ్రామపంచాయతీ ఆదాయానికి గండి కొడుతున్న సోము గాయత్రి విధుల పట్ల పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలోని పలు భూములకు ఇష్టానుసారంగా రిజిస్ట్రేషన్ చేయిస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నారని తెలిపారు. గ్రామ పంచాయతీకి సంబంధించిన ట్రాక్టర్, ట్రాలీలకు రిజిస్ట్రేషన్ లైసెన్సును రెన్యువల్ చేయించకుండా నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నారని తెలిపారు. గ్రామంలో అందుబాటులో ఉండకుండా తనకిష్టమైన సమయంలో గ్రామపంచాయతీకి రావడంతో పాటు సిబ్బందిపై పలుమార్లు ఒత్తిడికి గురిచేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఆరోపించారు. తక్షణమే ఉన్నతాధికారులతో తగు విచారణ చేయించి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న సోము గాయత్రి పై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### కొలిశెట్టి యాదగిరిరావు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ..

**తుంగతుర్తి జనవరి 20 (జనంసాక్షి)**
ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డిలో జరిగే సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలో మహాసభల గోడపత్రికను విడుదల చేసిన తర్వాత ఆయన మాట్లాడుతూ పార్టీ మహాసభలు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి జరుగుతాయని ఈ మహాసభలలో పార్టీ నిర్మాణం కర్తవ్యాలం గురించి చర్చించి నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని అన్నారు ఈ మహాసభలకు సిపిఎం పార్టీ జాతీయ నాయకులు రాష్ట్ర నాయకులు హాజరై మన దేశ రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను చర్చించి ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసే విషయంలో కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేసే విధానాలను వివరిస్తూ రాబోయే కాలంలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడం కోసం పార్టీ చేసే విధానాలను రూపొందించి ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే అంతవరకు పోరాటాలు కొనసాగిస్తుందని అన్నారు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటిన 6 గ్యారంటీలను అమలు చేయకపోవడం చేత ప్రజలు తీవ్రమైన నిరాశలో ఉన్నారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను రూపొందించి అమలు చేయాలని కోరారు మహాసభలు రానున్న కాలంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై పోరాటం కొనసాగించే దిశలో ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాసు మండల కమిటీ సభ్యులు పల్లా సుదర్శన్ జాజుగాల్ల ముత్తయ్య మేడే ప్రభాకర్ నాయగ్య మల్లయ్య లింగయ్య మల్సూరు తదితరులు పాల్గొన్నారు.






### కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు

# అమలు చేయాలి..

### తాటికొండ సీతయ్య మాజీ ఎంపీపీ

**తుంగతుర్తి జనవరి 20 (జనం సాక్షి)**
ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అబద్ధపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అరుగ్యారాంటిలను వెంటనే అమలు చేయాలని మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని సింగారం తండ గిరిజనులు నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.. రైతులకు పదిహేను వేల రూపాయలు రైతు భరోసా ఇస్తామని. రెండు లక్షల రూపాయలు రుణ మాఫీ చేస్తామని. మహిళలకు 2500ఆర్థిక సహాయం చేస్తామని. ఆసరా పెన్షన్ 4000చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏ ఒక్క వాగ్దానాన్ని నెరవేర్చలేదని అన్నారు.. ఇలాంటి అబద్దాలతో ప్రజలను నయవం ఛన.. చేసిన కాంగ్రెస్ పార్టీ కి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ది చెప్పాలని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠలు చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించే విధంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పద్మ శంకర్ నాయక్. టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బుక్యా శ్రీను నాయక్. నాయకులు నాగు నాయక్. మాజీ. ఎంపీటీసీ చెన్ను నాయక్.. గోపగాని వెంకన్న. తదితరులు. మహిళలు.. పాల్గొన్నారు.



# ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుంది

### మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్..

**నేరేడుచర్ల (జనంసాక్షి ):**
బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న రైతుల పక్షమేనని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ రాజ్యసభ సభ్యుడు,బడుగుల లింగయ్య, హుజూర్ నగర్ నియోజక వర్గ సమన్వయ కర్త ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు. సోమవారం నేరేడుచర్లలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వారు మాట్లడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చి 14 నెలలో కాలంలో, ఆచరణ సాధ్యం కానీ హామీ ఇచ్చి,అన్ని వర్గాల ప్రజల్ని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు,పాలక వీడు మండల పార్టీ అధ్యక్షుడు అంజి రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయాబాబు,మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీధర్ బాబు, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి,మాజీ ఎంపీపీ చెన్న బోయిన సైదులు, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు,హుజూర్ నగర్ మాజీ జడ్పీటీసీ సైదిరెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు,రాపోలు నవీన్, ఎల్లబోయిన లింగయ్య, అనంత శీను, తదితరులు ఉన్నారు.

## నేటి నుండి గ్రామ సభలు, రేషన్ కార్డులు మంజూరు

### రేషన్ కార్డుల అర్హుల ఎంపిక , ప్రజా పాలన నిరంతర ప్రక్రియ..

**దేవరకొండ,జనవరి 20(జనంసాక్షి)**
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నాలుగు పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, పథకాల్లో భాగంగా ప్రజల ఆకాంక్షలు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కొత్త రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియను శ్రీకారం చుట్టిందని దేవరకొండ మున్సిపల్ కమిషనర్ వై సుదర్శన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణ పరిధిలో గల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రస్తుత కులగనన జాబితా పరిధిలోకి రానివారు,లేదా ఇప్పటికే సమర్పించిన సభ్యుల చేరిక దరఖాస్తు అంటే కొత్త రేషన్ కార్డు మరియు ఇందిరమ్మ ఇండ్ల కోసం మున్సిపల్ పరిధిలో గల వార్డు సమావేశాలలో( జనవరి 21 నుండి 24 వరకు) జరిగే సమావేశాల నందు దరఖాస్తులను సమర్పించవచ్చు అని తెలిపారు. లేనియెడల అందుబాటులో రాని ప్రజలు యధావిధిగా మున్సిపల్ ఆఫీస్‌కి వచ్చి జనవరి 25 నుంచి దరఖాస్తులను సమర్పించవచ్చని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రక్రియ నిరంతర ప్రక్రియ కావున పట్టణ ప్రజలు సంబంధిత శాఖ అధికారులకు సహకరించాలని కోరారు.



# పివైఎల్ ఐక్యత సభను జయప్రదం చేయాలి

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
2013లో పివైఎల్ నుండి చీలిపోయినటువంటి కొంత మంది తిరిగి ఈనెల 22న ఆలేరులో ఐక్యత కానున్న సందర్భంగా జరిగే విలీన సభను విజయవంతం చేయాలని పివైఎల్ జిల్లా కోశాధికారి బండి రవి అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి, నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో విఫలం అయ్యాయని అన్నారు.మత్తు పదార్థాలు, బెల్ట్ షాపులు, మాదకద్రవ్యాలు,గంజాయికు యువత బానిసవుతున్నారని, దీనిని పాలకులు ఆరికట్టడం లేదని అన్నారు. బలమైన యువజన ఉద్యమాన్ని నిర్మాణం చేయడానికి రెండు పివైఎల్ సంఘాల ఐక్యత ఉపయోగపడుతుందని అన్నారు.ఈ ఐక్యత సభకు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు వీరబోయిన లింగయ్య, పెద్దింటి అశోక్ రెడ్డి, దండి ప్రవీణ్, రాజేష్, మునిష్,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా కమిటీని జిల్లా కేంద్రంలోని సిటీ టాలెంట్ స్కూల్ లో జరిగిన ఆ సంఘ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం జిల్లా అధ్యక్షులుగా పబ్బతి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా కొచ్చర్ల వేణు, ఉపాధ్యక్షులుగా జి.వెంకటేశ్వర్లు, జె.రమణ, జి.ఆనంద్ భాస్కర్ తో పాటు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఎన్నికల పరిశీలకులుగా డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.సోమయ్య వ్యవహరించగా,ఎన్నికల అధికారిగా రాష్ట్ర కార్యదర్శి ఎస్.భాస్కర్ వ్యవహరించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన సంఘ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.సంఘ బలోపేతానికి తమ వంతుగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తున్న రేవంత్ సర్కార్ రామావత్ దస్రు నాయక్



**కొండమల్లేపల్లి, జనవరి 20 జనంసాక్షి :**
రైతులను నిర్లక్ష్యం చేస్తున్న రేవంత్ సర్కార్ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చకుండా తెలంగాణ రైతాంగానికి మోసం చేస్తుందని కాంగ్రెస్ సర్కారు చెప్పేది ఒకటి చేస్తున్నది మరొకటి అని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రామావత్ దస్రు నాయక్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని పాలశీతలీకరణ కేంద్రంలో పాత్రికేయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో కలిసి మాట్లాడుతూ రైతుల పక్షాన పోరాడటానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తలపెట్టిన రైతు మహా ధర్నాకు అనుమతి ఇవ్వకపోవడం దారుణం అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు రైతు రుణమాఫీ, రైతుభరోసా, రైతు భీమా అందని రైతులంతా మదన పడుతున్నారన్నారు.గ్రామాలలో అభివృద్ధి కుంటపడిందని కరెంటు, మంచినీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు.పదేండ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ పేదల పక్షంగానే పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయటడంతోపాటు రైతు సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారని గుర్తుచేశారు. ఓట్లు వేసిన ప్రజలకు ప్రజల మెప్పు పొందే విధంగా కాంగ్రెస్ పరిపాలన ఉండాలని అన్నారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా నాయకుడు నాయిని శ్రవణ్ రెడ్డి, మాజీ ఎంపిటిసి నేనావత్ శంకర్ నాయక్, మాజీ సర్పంచులు గుండెబోయిన లింగం యాదవ్, జబ్బు యాదయ్య యాదవ్, రామావత్ శ్రీను నాయక్, ఏటెల్లి రాంబాబు, రాజమోని యాదయ్య, పిల్లి పరమేష్, నేతాళ్ళ ఎల్లయ్య, కావాటి వెంకటేష్, పంది హరికృష్ణ, రామావత్ లక్ష్మణ్ నాయక్, కాసాని నాగరాజు, జైహింద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆచరణ సాధ్యం కానీ హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు**

**టేకులపల్లి లో బి ఆర్ ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం**




టేకులపల్లి, జనవరి 20 (జనం సాక్షి ): ఎన్నికలలో ఆచరణ సాధ్యం కానీ హామీలను గుప్పించి తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్తారని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు అన్నారు. సోమవారం టేకులపల్లి మండలంలో టిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సమావేశం టిఆర్ఎస్ జిల్లా నాయకులు లక్కినేని సురేందర్ రావు ఆధ్వర్యంలో జరగగా, ఇల్లందు మాజీ శాసనసభ్యులు బానోత హరిప్రియ పాల్గొన్నారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ చేస్తున్న పనులన్ని చూస్తున్నమని మేము పింక్ బుక్ రాసుకుంటున్నామని, అన్ని తిరిగి చెల్లిస్తామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగ కాంతరావు, మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ అన్నారు. ఒక సంవత్సర కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పోయిందని, రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు ఓట్లకోసం వస్తే ప్రజలందరూ నిలదీయాలని ప్రజలకు పిలుపులిచ్చారు. సులానగర్లో చేరికలు ఒక బూటకమని, నలుగురిని చేర్చుకోని కుటుంబాలు జాయినైనట్లు ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. ఇల్లందు నియోజక వర్గంతో ఇప్పటి వరకు చేస్తున్న అభివృద్ధి పనులన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో పెట్టినవేనని, ఇల్లందు సమస్యలపై అసెంబ్లీలో ఇప్పటివరకు మాట్లాడలేదని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ అన్నారు. తక్కువ కాలంలోనే ఇంత వ్యతిరేకత వచ్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని దుయ్యాబట్టారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలన్ని తూపాకి రాముడి మాటలవలే ఉన్నాయని అన్నారు. రానున్న ఏ ఎన్నికలైన గెలిచేది బీఆర్ఎస్ పార్టీనే అని అన్నారు. కార్యకర్తలను బెదిరిస్తే ఊరుకోమని, సోషల్ మీడియాలో పోస్టో పెడితే ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలీస్ స్టేషన్లో ఉంచుతున్నారని ఇలాంటివి చేస్తే ఇక ఊరుకోమని అన్నారు. మోసపూరిత హామీలు ఇచ్చి ప్రభుత్వంలోనికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్రెడ్డిపై ఎన్ని కేసులు పెట్టాలని అన్నారు. తులం బంగారం, రైతుబంధు, రుణమాఫీ ఇలా అనేక హామీలను ఇచ్చి ఇప్పటివరకు ఒక స్త్రీ కూడా పూర్తిస్థాయిలో నేరవేర్చలేదని పేర్కొన్నారు. ఇల్లందు అనేక అభివృద్ధి పనులన్ని చేసింది టిఆర్ఎస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ ప్రభుత్వంలో కొత్తగా ఈ నాయకులు చేసిందేమి లేదని విమర్శించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు, నిరుదోగ్యులకు ఉపాధిని తీసుకోనికండి అని ప్రశ్నించారు. ఇల్లందు నియోజకవర్గంలో రానున్న 138 పంచాయతీల్లో, టేకులపల్లి 36 పంచాయతీల్లో గులాబీ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. సమవేశానికి ప్రజలు వస్తుంటే కాంగ్రెస్ నాయకులు రానివ్వకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. అర్హులకు పథకాల్లో ఎవరికైనా మంజూరి రాకుంటే ప్రజలు తిరగబడాలని అన్నారు. ఇప్పటికే రేషన్కార్డ్ పెరిటా మళ్లీ గ్రామసభలు అని మోసపూరిత హామీలను ఇస్తున్నారని పేలో స్తున్నారు. ఈ సమావేశంలో జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ దిండిగాల రాజేందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్ష,కార్యదర్శులు బొమ్మెర్ల వరప్రసాద్, బోడ బాలు నాయక్, బీఆర్ఎస్ నాయకులు చీమల సత్యనారాయణ, బానోత్ రామా, బానోత్ కిషన్ నాయక్,లాలునాయక్, భూక్య బాలకృష్ణ, జాలాది అప్పారావు, తేజావత్ రవి, జెబ్బ విజయలక్ష్మి, రేణుక, బాలాజీ, మూడ్ బాలు, కుమ్మరి కిరణ్, ఇల్లందు నియోజకర్గ నాయకులు అచ్చయ్య, మండల నాయకులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

◆ అనుభవమైన అధ్యాపకులచే విద్యా బోధన

◆ ఆదర్శ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించడానికి ఆసక్తి చూపుతున్న తల్లిదండ్రులు

◆ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనయ్య



పి.ఏ.పల్లి,జనవరి 20(జనంసాక్షి)

పి.ఏ.పల్లి మండలం లోని దుగ్యాల ఆదర్శ పాఠశాల లో 2025-2026 విద్యా సంవత్సరానికి గాను ఆరవ తరగతిలో 100 సీట్లు,అదేవిధంగా పాఠశాలలో ఖాళీగా ఉన్న సీట్ల కోసం ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు కూడా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ నకిరేకంటి శ్రీనయ్య సోమవారం తెలిపారు.జనవరి 6వ తేదీ నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు.ఎస్సీ,ఎస్టీ,వికలాంగుల విద్యార్థులకు 125 రూపాయలు రుసుము చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఓసి విద్యార్థులకు 200 రూపాయలు ఉంటుందని తెలిపారు.దరఖాస్తులు చేసుకున్న వారికి ఏప్రిల్ 13వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు.ఆరవ తరగతి విద్యార్థులకు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అర్హత పరీక్ష ఉంటుందని,ఏడవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం రెండు గంటల నుంచి 4 గంటల వరకు అర్హత పరీక్ష ఉంటుందని తెలిపారు.ఈ అవకాశాన్ని విద్యార్థిని,విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

# కేటీఆర్ ఆధ్వర్యంలో నేడు రైతు మహాధర్నా రామావత్ దస్రు నాయక్



కొండమల్లేపల్లి, జనవరి 20 జనంసాక్షి : రైతులను నిర్లక్ష్యం చేస్తున్న రేవంత్ సర్కారుకు రైతాంగం కష్టాలను కండ్లకు కట్టేందుకు నేడు నల్లగొండ జిల్లా కేంద్రంలో రైతు మహాధర్నా నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రామావత్ దస్రు నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పాలశీతలీకరణ కేంద్రంలో పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ రైతుల పక్షాన పోరాడటానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, బిఆర్ఎస్ ముఖ్య నేతలు వస్తున్నట్లు పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ, రైతుభరోసా, రైతు భీమా అందని రైతులంతా పార్టీలకు అతీతంగా తరలిరావాలని పిలుపునిచ్చారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన రైతులతో నేడు మంగళవారం క్లాక్టవర్ లో రైతుమహా ధర్నా విజయవంతం చేయాలని తెలిపారు.పదేండ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ పేదల పక్షంగానే పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయటడంతోపాటు రైతు సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారని గుర్తుచేశారు.అధికారంలో ఉన్న రేవంత్ సర్కార్ రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేస్తున్నందునే ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ పోరాటం చేస్తున్నదన్నారు.కాంగ్రెస్ సర్కారులో రైతు భరోసా, రైతుభీమా రానివారు, రుణమాఫీ కానివారు, 24 గంటల కరెంట్ అందని వారంతా బాధితులేనని, వారంతా స్వచ్ఛందంగా మహాధర్నాకు రావాలని పిలుపు నిచ్చారు. ఇది రాజకీయ సభ కాదని, మన బాధ చెప్పడానికి నిర్వహిస్తున్న సభ అని తెలిపారు. పోలీస్, అధికార యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి కొమ్ము కాయకుండా చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా నాయకుడు నాయిని శ్రవణ్ రెడ్డి, మాజీ ఎంపిటిసి నేనావత్ శంకర్ నాయక్, మాజీ సర్పంచులు గుండెబోయిన లింగం యాదవ్, జబ్బు యాదయ్య యాదవ్, రామావత్ శ్రీను నాయక్, ఏటెల్లి రాంబాబు, రాజమోని యాదయ్య, పిల్లి పరమేష్, నేతాళ్ళ ఎల్లయ్య, కావాటి వెంకటేష్, పంది హరికృష్ణ, రామావత్ లక్ష్మణ్ నాయక్, కాసాని నాగరాజు, జైహింద్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వేల పేరుతో కాలయాపన చేస్తున్న ప్రభుత్వం

**తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు**



**మునగాల, జనవరి 20(జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం సర్వేల పేరుతో సంక్షేమ పథకాలు అమలు జరపకుండా కాలయాపన చేస్తుందని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు ఆరోపించారు. సోమవారం మునగాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 6 గ్యారంటీలో భాగంగా అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, భూమిలేని వ్యవసాయ కార్మికులకు 12వేల రూపాయలు, రైతు భరోసా అమలు కోసం గతంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారని, వాటిని అమలు చేయకుండా ఈనెల 21 నుండి 24 వరకు గ్రామాలలో సర్వేల పేరుతో కాలయాపన చేయడం మూలంగా అర్హులైన పేదలు సంక్షేమ పథకాలకు నోచుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 26వ తేదీన రేషన్ కార్డులు అందిస్తామని ప్రకటించి, గ్రామాలలో, పట్టణాలలో అధికారులు సర్వేలు నిర్వహించడం జరుగుతుందని, ఈ సర్వేలో గ్రామపంచాయతీ మున్సిపల్ అధికారులకు వచ్చిన రేషన్ కార్డు లిస్టు ఏ ప్రాతిపాదికన వచ్చిందో ప్రజలకు తెలియజేయాలని అధికారులను ప్రశ్నించారు. చాలా గ్రామాలలో ప్రభుత్వమే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, భూమిలేని వ్యవసాయ కార్మికుల పేర్లను గుర్తించి గ్రామాలలో సర్వే చేస్తున్నారని, దానితో పేర్లు లేని లబ్ధిదారులు తీవ్ర ఆందోళన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేయలేదని అన్నారు. ప్రజలకు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు నోచుకోలేదన్నారు. ప్రభుత్వం తక్షణమే రైతు భరోసా నిధులు విడుదల చేయాలని కోరారు. వికలాంగులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, చేతి వృత్తిదారులకు పెంచుతామని చెప్పిన పింఛన్ ను వెంటనే పెంచాలన్నారు. పేదల చేతుల్లో ఉన్న అసైన్మెంట్ భూములకు వెంటనే పట్టా హక్కులు కల్పించాలని కోరారు. ఇంటి స్థలం లేని పేదలకు ఇంటి స్థలం కొనుగోలు చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# ఎస్వీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బియ్యం, నగదు పంపిణీ



హుజూర్ నగర్, జనవరి 20 (జనం సాక్షి): ఎస్వీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బియ్యం, నగదును ట్రస్ట్ సభ్యులు పంపిణీ చేశారు. సోమవారం పట్టణ పరిధిలోని చైతన్య కాలనిలో అద్దె గదిలో జీవిస్తున్న కాసార్ల సత్యనారాయణ వృత్తి రీత్యా ఆటో కార్మికుడు రెక్కడితే కానీ డొక్కాడని పరిస్థితిలో జీవితం కొనసాగిస్తున్న తనకు యాక్సిడెంట్ అయ్యి కాలు విరిగి సర్జరీ కావడంతో కుటుంబం గడవడం కష్టంగా మారిన విషయం తెలుసుకున్నా మున్సిపల్ వైస్ చైర్మన్ సంపత్ రెడ్డి తన ట్రస్ట్ సభ్యుల ద్వారా సత్యనారాయణ కుటుంబానికి 50 కేజీల బియ్యం, 2వేల రూపాయల నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ ఆపదలో ఆదుకోవడం, సాటి మనిషికి సాయం చేయడంలో ఎప్పుడు ముందు ఉండే వైస్ చైర్మన్ సంపత్ రెడ్డి అడుగు జాడల్లో మేము నడుస్తూ చేయుత నందిస్తున్నామని, అదే విధంగా ప్రతి ఒక్కరు అవకాశం ఉన్నంత వరకు నలుగురికి సహాయం చెయ్యడానికి ముందుకు రావాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ చారిటబుల్ ట్రస్ట్ టీం సభ్యులు సులువ చంద్రశేఖర్, పిల్లి శివశంకర్, పారా సాయి, దగ్గుపాటి బాబురావ్, రెడపంగు రాము, కస్తాల రవీందర్, కస్తాల సైదులు, పగిడి నాగేంద్రబాబు, వుండేటి కిషోర్, నాగన్న, నవీన్, ఇంజమురి జయంత్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థుల మానసిక స్థితిగతులను గమనించి

# వైద్య చికిత్సలు అందించాలి

## భద్రాచలం ఐటిడిఏ పిఓ బి రాహుల్

భద్రాచలం, జనవరి 20, (జనం సాక్షి):
సంక్రాంతి పండుగ సెలవులు వినియోగించుకొని, పాఠశాలలకు వస్తున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థులు చలి వాతావరణం తో అనారోగ్యానికి గురి అయ్యే అవకాశం ఉన్నందున, పిల్లల మానసిక స్థితిగతులను హెచ్ఎం, వార్డెన్ గమనించి తప్పనిసరిగా వారికి వైద్య చికిత్సలు చేయించాలని ఐటీడీఏ పిఓ బి. రాహుల్ అన్నారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరములో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి గిరిజన దర్బార్ లో వివిధ సమస్యల గురించి అర్జీలు సమర్పించడానికి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని ఆదేశించారు. గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు అన్ని ప్రత్యేకమైన రిజిస్టర్లో నమోదుతో పాటు ఆన్లైన్ చేయించి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతలవారీగా సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తానని పిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఆర్సిఓ గురుకులం నాగార్జునరావు, ఏవో సున్నం రాంబాబు, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, ఏపీవో పవర్ వేణు, ఎస్ డి సి రవీంద్రనాథ్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, ఉద్యానవనాధికారి ఉదయ్,వివిధ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది జోగారావు, మమత, నవ్య తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ విజేతలకు బహుమతుల ప్రధానం



బోనకల్, జనవరి 20 ( జనంసాక్షి):
అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా 10 మండలాల స్థాయి క్రికెట్ కబడ్డీ పోటీలను బోనకల్ మండలం ఆళ్లపాడు గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గెలిచిన విజేతలకు బహుమతుల ప్రధానం సోమవారం చేశారు. కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు చేతులు మీదుగా బహుమతి ప్రధానోత్సవం చేశారు. మొదటి బహుమతి ఎర్రుపాలెం మండలం బలిగండ్లపాడు కు 15000 రూపాయలు, కబడ్డీ రెండవ బహుమతి కొనిజర్ల మండలం తనికెళ్ళ కు 8000 రూపాయలు, కబడ్డీ మూడో బహుమతి బోనకల్ మండలం నారాయణపురం కు 4000 రూపాయలు ఇచ్చారు. అదేవిధంగా క్రికెట్ మొదటి ప్రైస్ 15000 రూపాయలు క్రికెట్ రెండో ప్రైజ్ 8000 రూపాయలు బహుమతులు అందజేయడం జరిగింది .ఈ క్రీడలకు సహకరించిన దాతలు కర్నాటి గోపాలరావు జ్ఞాపకార్థం 15 వేల రూపాయలు ,చిరుమామిళ్ల సాయిబాబా జ్ఞాపకార్థం పదివేల రూపాయలు సంద్ర కిరణ్ , పదివేల రూపాయలు బీపీ నాయక్ , 5000 రూపాయలు భాగం రాకేష్ , 5000 రూపాయలు మేడి ఆదామ్ జ్ఞాపకార్థం 5000, ఆర్టీసీ కండక్టర్ నాగులు ఆళ్లపాడు 5000 , సంద్ర శీను చిన్న బీరవెల్లి 5000 రూపాయలు ఈ క్రీడలకు దాతలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లపాడు గ్రామ శాఖ అధ్యక్షుడు బుంగరాములు, కందుల పాపారావు ,పారా వెంకట మోహన్ రావు, తోటకూర వెంకటేశ్వరరావు ,వేల్పుల రమేష్ ,మల్లాది లింగయ్య, మరీదు బరకయ్య ,మందడపు రవి, క్రీడాకారులు ,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను పాటించాలి

## ఎంవిఐ సంగెం వెంకట పుల్లయ్య

భద్రాచలం,జనవరి 20 (జనం సాక్షి):
ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ భద్రత నియమాలు పాటించాలని భద్రాచలం ఎంవీఐ సంగెం వెంకట పుల్లయ్య తెలిపారు.రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని సోమవారం భద్రాచలం రవాణా శాఖ కార్యాలయంలో లెర్నర్ లైసెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, మోటార్ సైకిల్ రిజిస్ట్రేషన్, ఆటో రిజిస్ట్రేషన్, ఫిట్నెస్ కు వచ్చిన వాహన దారులకు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై ఎం వి ఐ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ట్రాఫిక్ నిబంధనలు పక్కాగా పాటించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, వాహనాలను ఓవర్టేక్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, సీటు బెల్ట్ డ్రైవింగ్, మూల మలుపుల వద్ద నిదానంగా వెళ్లడం హారన్ కొట్టడం రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించవలసిన అంశాలన్నారు. అంతేకాక శీతాకాలం, వర్షాకాలంలలో రోడ్లపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై వాహనదారులకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు. ఈ క్రమంలో కార్యాలయం కు వచ్చిన వారితో నియమ నిబంధనలు పాటిస్తాను అనే ప్రతిజ్ఞ కూడా ప్రతి ఒక్కరితో చేయించారు. కార్యక్రమంలో ఆర్టీవో కార్యాలయం సిబ్బంది, వాహనదారులు, ప్రజలు పాల్గొన్నారు.



## క్రీడా పోటీల్లో ఎస్వీ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన పోటీలలో విజయం సాధించిన జిల్లా కేంద్రంలోని ఎస్వీ డిగ్రీ కళాశాల విద్యార్థులను ఆ కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ వి.వెంకటేశులు, అధ్యాపకులు అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం సర్దార్ పటేల్ కళాశాలలో జరిగిన కోకో, కబడ్డీ పోటీలలో తమ కళాశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో, షాట్ పుట్ విభాగంలో రెండవ స్థానంలో నిలిచినట్లు తెలిపారు.జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సైతం రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ వెంకన్న , విద్యార్థులు సాయి, సాయి దీపక్, మణికంఠ, సందీప్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# వాహనదారులు విధిగా నియమ నిబంధనలు పాటించాలి

## ఎస్సై శివరామకృష్ణ

**చంద్రుగొండ, జనవరి 20(జనంసాక్షి):**
వాహనదారులు నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదాలు జరిగిన సమయంలో తమ ప్రాణాలను రక్షించుకోగలుగుతారని ఎస్సై శివరామకృష్ణ సూచించారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా చంద్రుగొండ ప్రధాన సెంటర్లో విద్యార్థులతో కలిసి మానవహారం నిర్మించారు. గ్రామాలలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ శివరామకృష్ణ మాట్లాడుతూ వాహనదారులు వాహనాలకు సంబంధించిన పత్రాలను కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ,ఎఫ్ఆర్ఓ ఎల్లయ్య ,డిప్యూటీ తాసిల్దార్ ప్రసన్న ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## హెచ్ఎం రాములపై దాడి చేసిన దుండగులను వెంటనే శిక్షించాలని నిరసన



భద్రాచలం జనవరి 20 (జనంసాక్షి):
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములు పై డిసెంబర్ 23 న కొందరు వ్యక్తులు పాఠశాలలోకి చొరబడి విచక్షణ రహితంగా చేసిన దాడికి నిరసనగా పట్టణంలోని నన్నపనేని మోహన్ జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, పట్టణంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. జనవరి 20న పాఠశాలలకు నల్ల బ్యాడ్జీలు ధరించి హాజరుకావాలని ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక పిలుపు ఇవ్వడంతో సోమవారం భద్రాచలంలో అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. హెచ్ఎంపై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని, పాఠశాలల్లో ఉపాధ్యాయులకు రక్షణ చర్యలు చేపట్టాలని, పాఠశాలలను కుల మత, వర్గ రహిత కేంద్రాలుగా ఉండేట్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బాలికొన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తోటమల్ల. రమ గారు, ఏటీఎఫ్ జిల్లా నాయకులు జయ బాబు, టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు ఎస్ విజయ్ కుమార్, మండల కార్యదర్శి కె. శ్రీనివాస్ సీనియర్ నాయకులు రాజశ్రీనివాస్, టీఎస్ యుటిఎఫ్ మండల కార్యదర్శులు కె.సైదులు,పుస్పలత, ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయునిపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి..

తుంగతుర్తి జనవరి 20 (జనం సాక్షి)
రంగారెడ్డి జిల్లా జిల్లా జడ్పిహెచ్ఎస్ తుక్కుగూడ ప్రధానోపాధ్యాయులు శ్రీ కంబాల రాములు పైన జరిగిన దాడి కి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు నవీన్ ప్రసాద్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ప్రధానోపాధ్యాయులపై దాడిని ఖండిస్తూ డిటిఎఫ్ తుంగతుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ తుంగతుర్తి ఉపాధ్యాయులు గుజ్జ భాస్కర్



.సహదేవ్ యాకయ్య కృష్ణవేణి. ఆకారపు రవికుమార్. రాజన్న. రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఆర్టిజన్ల జేఏసీ దీక్షలు ప్రారంభం

## ప్రారంభించిన ఎస్ కే అన్వర్, ఎం.ప్రసాద్



**ఖమ్మం, (జనంసాక్షి) :**
విద్యుత్ సంస్థలలో అనేక ఏళ్ల తరబడి అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న కార్మికులను వారి అర్హతలను బట్టి కన్వర్షన్ చేయాలని రాష్ట్రవ్యాప్త జేఏసీ పిలుపులో భాగంగా సోమవారం ఖమ్మం న పీడీసీఎల్.స్.ఇ కార్యాలయం ఎదుట ఐదు రోజుల దీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ దీక్షలలో , జేఏసీ చైర్మన్ గంటా శ్రీనివాసరావు, కన్వీనర్ కాముని ఉపేందర్ , నాయకులు అన్వర్, కో కన్వీనర్ ఎల్వీ కృష్ణారావు , కో చైర్మన్ ధరావత్ గోపి , సహాయ కార్యదర్శి బాధావత్ చందర్, ఫైనాన్షియల్ సెక్రెటరీ జక్కంపూడి నరేష్, ఆర్గనైజషన్ కార్యదర్శి ఎం. సంధ్యారాణి, బి.నాగేశ్వరరావు, ఈ.నరేష్, ఎస్.కె రంజాన్ వలి , డి.రవికుమార్, జి.నాగ రాజు, అప్పిరెడ్డి , జానయ్య, ఆర్ రాజు తదితర కార్మికులు పాల్గొన్నారు. ఈ యొక్క దీక్ష శిబిరాన్ని రాష్ట్ర జేఏసీ బాధ్యులు ఖమ్మం జిల్లా ఇన్చార్జిపేట్ చెప్పమ్మా , ఎన్నమల్ల.నరేందర్, పాల్గొన్నారు. వీరికి వివిధ విద్యుత్ సంఘాల నాయకులు, సీఐటీయూ, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం ప్రసాద్, 1535 నాయకులు బి వివిఎస్ మూర్తి , కంపెనీ కార్యదర్శి, ముడిక శ్రీనివాస్, టీ ఆర్ వి కె ఎన్ జిల్లా అధ్యక్షులు. బి.ఉపేం దర్ , 1104 వి.కిరీటా,చారి, నాయకులు తమ సంఘీభావనను మద్దతును తెలిపారు. ఐదు రోజులుగా జరిగే ఈ కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని నిర్వాహకులు తెలియ పరిచి నారు. ప్రభుత్వము అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, ఆర్టిజన్ల కన్వర్షన్ చేయడం వల్ల విద్యుత్ సంస్థలపై పెద్దగా భారం పడదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కావున యాజ మాన్యము, ప్రభుత్వము కలగజేసుకొని వెంటనే ఈ కార్మికులకి న్యాయం చేయాలని జేఏసీ డిమాండ్ చేసింది. ఈ డిమాండ్ ని నెరవేరని పక్షములు రాబోయే రోజులలో కార్మికులు ప్రత్య క్ష ఆందోళనకు దిగవలసి వస్తుందని అన్నారు.



# బహుజన్ సమాజ్ పార్టీలో 10 కుటుంబాలు చేరిక..

**చర్ల జనంసాక్షి :**
బహుజన వాద రాజకీయాలు మాత్రమే ఈ దేశాన్ని అభివృద్ధి చేయగలవు.తడికల శివకుమార్( జిల్లా ఇన్ చార్జ్) బహుజన్ వాద రాజకీయాలు మాత్రమే ఈ దేశాన్ని సమగ్రంగా అభివృద్ధి చెందించగలవని బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్ చార్జ్ తడికల శివకుమార్ అన్నారు. సోమవారం బిఎస్పీ చర్ల మండల కమిటీ ఆద్వర్యంలో పార్టీలో చేరికల కార్యక్రమం నిర్వహణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు.చర్ల మండల ప్రదాన కార్యదర్శి కొండా కౌషిక్ ఆద్వర్యంలో చర్ల మండలం లింగాపురం గ్రామానికి చెందినా పది కుటుంబాలు బహుజన్ సమాజ్ పార్టీ లో చేరిన సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు నెరవేర్చడానికి బహుజన్ సమాజ్ పార్టీ మాయావతి ఆద్వర్యంలో కృషిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమం లో భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షుడు కొండా చరణ్,నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్ తదితర బిఎస్పీ నాయకులు పాల్గొన్నారు.









## బొజ్జయిగూడెం గ్రామంలో కార్డెన్ సెర్చ్..

ఇల్లందు జనవరి 20 జనంసాక్షి
ఇల్లందు మండలం బొజ్జయిగూడెం గ్రామంలో భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీతో పాటు సీఐ సత్యనారాయణ, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. అనుమానిత ఇళ్లలో సోదాలు నిర్వహించి ఎటువంటి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ లేనటువంటి 65 మోటార్ సైకిల్, 6 ఆటోలను సీజ్ చేశారు. బైకులకు ఇన్సూరెన్స్ పేపర్స్ తప్పక ఉండాలన్నారు. లేదంటే ప్రమాదాలు సంభవించినప్పుడు ఇన్సూరెన్స్ డబ్బులు క్లెయిమ్ కాకుండా పోతాయని, కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు.అదేవిధంగా గ్రామాలలో నిషేధిత గంజాయిని ఎవరైనా సేవించిన, అమ్మినా వారిపై కేసులు నమోదవుతాయని తెలిపారు. దొంగతనాలు జరిగినప్పుడు ఎవరి పై అనుమానం ఉన్నా కొత్త వ్యక్తులు గ్రామంలో కనిపించిన తమకు తెలియజేయాలని అదేవిధంగా సైబర్ నేరాలపై మోసాలపై గ్రామస్తులకు డీఎస్పీ చంద్ర భాను వివరించారు. తక్షణమే బైకుల ఫై ఉన్న చలానాలను క్లియర్ చేయాలని బైకుల యొక్క ఇన్సూరెన్స్ హెల్మెట్లు తీసుకోవాలని సూచించారు.

### గురుకులాలను అనువైన ప్రదేశంలో

# ఏర్పాటు చేయాలి

భూక్యా సురేష్ నాయక్



**ఇల్లందు జనవరి 20 జనంసాక్షి:**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమీకృత గురుకులాల నిర్మాణాలలో భాగంగా ఇల్లందు మండల పరిధిలో సమీకృత గురుకులం ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం, ప్రభుత్వ భూమి కొరకు వెతుకుతున్న సంగతి సేవాలాల్ సేన దృష్టికి వచ్చిన కారణంగా రొంపేడు రెవెన్యూ విలేజ్ పరిధిలో సర్వే నెంబర్ 309 లో 25 నుండి 30 ఎకరాల ప్రభుత్వ భూమి కలదు అట్టి భూమి నిర్మాణాలకు అనువైనదిగా ఉన్నది కావున ఆయొక్క భూమిని సమీకృత గురుకులాల కొరకు ఉపయోగించినట్టయితే ఈ ప్రాంతంలో ఉన్నటువంటి దళిత, గిరిజన, మైనారిటీ, బిసి లకు చెందిన విద్యార్థులకు గొప్ప చదువులు చదువుకొనుట కొరకు అవకాశం కలుగుతుందని స్థానిక ఇల్లందు ఎమ్మార్వో కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ సేవాలాల్ సేన ఇల్లందు మండల యువజన అధ్యక్షులు భూక్య.సురేష్ నాయక్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో సేవాలాల్ సేన ఇల్లందు మండల కన్వీనర్ ఆంగోత్, ఆంజనేయులు, రాందాస్ నాయక్, భూక్యా వీరు , తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయుడు గుండెపోటుతో మృతి



**ఇల్లందు జనవరి 20 జనంసాక్షి:**
ఇల్లందు పట్టణంలోని జేబీఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైన్స్ టీచర్ గా పని చేస్తున్న రమేష్ ఈరోజు పాఠశాల విధులకు హాజరయ్యారు రమేష్ విద్యా బోధన చేస్తున్న క్రమంలో చాతిలో నొప్పి విపరీతంగా రావడంతో కుప్పకూలిపోయారు గమనించిన మిగతా ఉపాధ్యాయులు హుటాహుటిన 108 అంబులెన్స్ సమాచారం ఇచ్చారు అంబులెన్స్ సిబ్బంది వెంటనే పాఠశాలకు చేరుకొని ఇల్లందు ప్రభుత్వ వైద్య శాలకు తరలించారు ఉపాధ్యాయుడు రమేష్ పాఠశాలలోని మృతి చెందినట్లు వైద్యులు తేల్చి చెప్పడంతో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయుల లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# గ్రామసభల నిర్వహణపై సన్నాక సమావేశం



**కల్లూరు జనవరి 20 (జనంసాక్షి):**
కల్లూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 4 స్కీముల అమలకు సంబంధించి గ్రామ సభల నిర్వహణపై సన్నాహక సమావేశం ఎంపీడీవో దయగల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సోమవారం జరిగింది. మండలంలో 21, 22, 23 తేదీలలో రేషన్ కార్డు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ గృహాలు పై అన్ని గ్రామ పంచాయతీలలో నిర్వహించే గ్రామసభలలో అరులైన జాబితాను ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. అర్హుల జాబితాలో పేరు లేని వారు ఏ మాత్రం అధైర్య పడకుండా గ్రామసభలో మరల దరఖాస్తు చేసుకోవచ్చని ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డిఓ ఎల్ రాజేంద్ర గౌడ్, తాసిల్దార్ పులి సాంబశివుడు, ఎం పి ఓ సురేష్ కుమార్, వ్యవసాయ అధికారిని రూప, ఏపీవో హేమమాలిని, ఐసిడిఎస్ ఎసిడిపిఓ, గ్రామ ప్రత్యేక అధికారులు,కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కౌలురైతు ల ఉసే ఎత్తని ప్రభుత్వం

**పాలేరు జనవరి (20) జనంసాక్షి**
కౌలు రైతుల గురించి ప్రభుత్వం ఎలాంటి చర్యలు ప్రకటన చేయక పోవడం.కౌలు రైతులను ఆందోళనకు గురి చేస్తున్నది మ్యానిఫెస్టోలో అట్టహాసంగా ప్రకటించిన దాని గురించి వూసే.ఎత్తక పోవడం వ్యవసాయ అధికారులను సంప్రదించగా ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు విధి విధానాలు రాలేదు అని చెప్పారు ఎకరాకు 15. వేలు.ఇస్తామని ఎన్నికల.ముందు హామి ఇచ్చి అధికారం.లోకి వచ్చిన తరువాత కనీసం ఆ ఊసే ఎత్తడం లేదు అని వేరే. పథకాలు అన్ని అమలుకు మార్గదర్శకాలు జారీచేసిన ప్రభుత్వం కౌలు రైతుల కు.ఆశచూపి దానిగురించి.మాట్లాడక పోవడం దారుణం అని రైతులు వాపోతున్నారు గత ప్రభుత్వం ముందే కౌలు రైతులకు మొండి చెయ్యి చూపింది ఈ ప్రభుత్వం ఏం చేస్తుందో చూడాలి అని రైతులు ఎదురు చూస్తున్నారు వ్యవసాయ శాఖ మంత్రి జిల్లా కే వున్నందున ప్రభుత్వం తో మాట్లాడి న్యాయం చేస్తారని కౌలు రైతులు కోరుతున్నారు.

## ప్రైవేటు ఎలక్ట్రీషియన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా షేక్ ఆసిఫ్

చంద్రుగొండ ,జనవరి 20( జనం సాక్షి):
చంద్రుగొండ మండల ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా షేక్ ఆసిఫ్ ను ఎన్నుకున్నారు. సోమవారం యూనియన్ రిజిస్ట్రేషన్ ఆయన సందర్భంగా నూతన కమిటీ ఎన్నికకు సమావేశం నిర్వహించి ఉపాధ్యక్షుడిగా దెబ్బెందుల బాబురావు



,జనరల్ సెక్రెటరీగా మన్నే వీరేంద్ర ప్రసాద్ ,జాయింట్ సెక్రటరీగా షేక్ హైమత్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా షేక్ ఆబిద్, ట్రెజరర్ గా షేక్ నజీర్ ,జాయింట్ ట్రెజరర్ గా షేక్ హబీబ్ ,కోర్ కమిటీ మెంబర్గా షేక్ షావలి, గౌరవ సలహాదారులుగా పిట్టల రామ్ లక్ష్మణ్ ,కాకటి లక్ష్మణ్ ,శ్రీను ,బాధావత్, రమేష్ ,చారి లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల ఎలక్ట్రిషన్ అధ్యక్షుడు షేక్ ఆసిఫ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రైవేటు ఎలక్ట్రిషన్లకు బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యం, ఇళ్ల స్థలాలు, ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు.

# పాలకమండలి సభ్యులు ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి

**మంత్రి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసిన పాలకమండలి సభ్యులు**



**కనగల్లు. జనవరి 20 (జనం సాక్షి) :** ధర్వేశిపురం (పర్వతగిరి) శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయ నూతన పాలకమండలి సభ్యులు ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని రోడ్లు భవనముల సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్ చీదేటి వెంకటరెడ్డి తో పాటు మరో 11 మంది ధర్మకర్తలు మంత్రి సమక్షంలో ఆలయ అధికారులు వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు ఈ సందర్భంగా ధర్మకర్తలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ భక్తి భావంతో బాధ్యతాయుతంగా ఆలయ అధికారులను సమన్వయం చేసుకొని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా చూడాలన్నారు. ఎల్లమ్మ ఆలయం వద్దకు జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి భక్తులు నిత్యం వస్తున్నందున వారికి ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూడవలసిన బాధ్యత పాలకమండలి సభ్యులపై ఎంతో ఉందన్నారు. చైర్మన్ తో పాటు ధర్మకర్తలు తమకు తోచిన విధంగా ఆలయానికి కొంత డబ్బులు అందజేసినట్లయితే వాటికి తోడు దేవదాయ శాఖ నుంచి కొన్ని డబ్బులను వెచ్చించి ఆలయంలో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ అశోక్ రెడ్డి దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ భాస్కర్ తాసిల్దార్ బి పద్మ ఈవో జయరామయ్య మార్కెట్ చైర్మన్ రమేష్ డి.ఎస్.పి శివరాం రెడ్డి ఎస్సై విష్ణుమూర్తి మాజీ చైర్మన్ దే ప కరుణాకర్ రెడ్డి కంచరకుట్ల గోపాల్ రెడ్డి ఎన్ ముత్తయ్య చెనగోని నగేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాలో ఉన్న ప్రజాప్రతినిధులు అధికారులు ఉన్నారు.

# ఎస్ ఎల్ బి సి సొరంగం పనులు పూర్తి చేయించడమే నా లక్ష్యం..

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

- మార్చి నెలలో స్వరంగం పనులు ప్రారంభం
- రైతులకు క్షమాపణ చెప్పి కేటీఆర్ ధర్నాకు రావాలి..
- మండలంలో తిమ్మన్నగూడెం రెండు లైన్ల రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి



**కనగల్లు. జనవరి 20 (జనంసాక్షి):** ఎస్ ఎల్ బి సి సురంగం పనులు పూర్తి చేయించడమే నా జీవిత లక్ష్యమని సొరంగం పూర్తి అయితేనే నల్లగొండ జిల్లాతో పాటు ఇతర ప్రాంతాలు కూడా శశామలమై రైతుల కళ్ళల్లో ఆనందం వెల్లువిస్తుందని అదే నా చిరకాల కోరికను రోడ్లు భవనముల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం మంత్రి మండలంలో పలు అభివృద్ధి పనుల పరిశీలన అలాగే 14 కోట్ల రూపాయల నిధులతోసాగర్ పిడబ్ల్యుడి రోడ్డు నుండి వయ కనగల్లు తిమ్మన్నగూడెం వరకు డబల్ రోడ్డు విస్తరణ పనుల ను పటిష్ట పరుచట కుగాను
అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత టిఆర్ఎస్ 10 సంవత్సరాల ప్రభుత్వ కాలంలో కుటుంబ పాలనలోఅభివృద్ధి కుంటుపడిందని కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావు కవితలు ప్రాజెక్టులు. ఈ కార్ రేసులు. లిక్కర్ స్కాములు చేసి డబ్బులు దోచుకొని లక్షల కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించుకొని ఇప్పుడు జైలు కేసుల చుట్టూ తిరుగుతున్నారని గుర్తు చేశారు. కేటీఆర్ రైతులపై సవతి తల్లి ప్రేమ చూపుతున్నారని ఏ మొహం పెట్టుకొని రైతు దీక్ష చేస్తాడని దీక్ష చేసే ముందు రైతులకు క్షమాపణ చేసి రైతు ధర్నాలో పాల్గొనాలని సవాల్ విషయం. ప్రతిపక్ష పార్టీ నాయకుల మాటలు నమ్మవద్ద ని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర్నుంచి రైతుల సంక్షేమం కోసం 2 లక్షల రుణమాఫీ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు 500 రూపాయల కే వంట గ్యాస్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు రైతు భరోసా. అరులైన వారందరికీ రేషన్ కార్డులు. ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామని తెలియజేశారు. ప్రజలు ఎవ్వరు కూడా ఆందోళన చందవద్దన్నారు.
.,.. విద్యార్థులు మంచిగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి... విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలను అర్థం చేసుకొని క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విద్యార్థులకు సూచించారు. కనగల్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పనుల పురోగతిని ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకున్నారు. పాఠశాల హెచ్ఎం పాఠశాలలో జరుగుతున్న పనుల ఆలస్యం గురించి మంత్రి దృష్టికి తీసుకువెళ్లడంతో స్పందించిన మంత్రి సంబంధిత ఈ. ఈ తో అక్కడి నుంచే మాట్లాడి వెంటనే పాఠశాలలో ఆగిపోయిన మరుగుదొడ్ల నిర్మాణం తరగతిగదిలో చేయవలసిన మౌలిక సదుపాయాలు 10 రోజులలో పూర్తి చేయాలని ఆదేశించారు. అభివృద్ధి పనులకు ఎన్ని నిధులైన ఇస్తానని పనులు చేయించడంలో ఏ అధికారి నిర్లక్ష్యం వహించిన చర్యలు తీసుకుంటాను హెచ్చరించారు. మంత్రి వెంట తాసిల్దార్ పద్మ మార్కెట్ చైర్మన్ రమేష్ మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు అనుపురెడ్డి ఆర్ టి ఎ జిల్లా సభ్యులు రాజారెడ్డిమాజీ ఏఎంసి చైర్మన్ బిక్షం యాదవ్ మాజీ సర్పంచులు గోలి జగాల్ రెడ్డి భోగరి రాంబాబు జి రమేష్ యాదవ్ పోచమల్ల లింగయ్య మెరుగు శివయ్య. పెంటయ్య నర్సిరెడ్డి చిలకరాజు వెంకన్న మార్కెట్ డైరెక్టర్లు పి సుజాత కరిముల్లా పార్టీ సీనియర్ నాయకులు డీ కరుణాకర్ రెడ్డి డి వెంకట్ రెడ్డి పి రాజు వ్ శ్రీనివాసరెడ్డి కొప్పుల యాదగిరి రెడ్డి అందుగుల వెంకన్న స్వామి రాయల శ్రవణ్ కుమార్ ఆర్ అండ్ బి డి ఈ గణేష్ మండల ఏఈ లతోపాటు వివిధ హోదాలో ఉన్న ప్రజాప్రతినిధులు ఉన్నారు





# దేశానికి రైతు వెన్నెముక అన్నది నిజం చేసిన ప్రభుత్వం తమదే

ఆత్మీయ భరోసా కార్యక్రమాలు అమలు చేయనున్నదని చెప్పారు. 10 ఏళ్లలో రాష్ట్ర ప్రభుత్వం ఏ ఒక్కరికి ఇండ్లు కట్టించలేదని అన్నారు. రానున్న పది, పదిహేను రోజుల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద విడతకు 6000 చొప్పున సంవత్సరానికి12,000 రూపాయలను ఉపాధి హామీ పథకం కింద జాబ్ కార్డు ఉండి గత సంవత్సరం కనీసం 20 రోజులు పని చేసిన వారందరికీ వారి అకౌంట్లో డబ్బులు పడనున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి పేదవాడికి,నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, వీటన్నింటిని గ్రామసభలు నిర్వహించి గ్రామసభల్లోనే నిర్ణయం తీసుకుంటామని,పై నాలుగు పథకాల అమలులో ఎలాంటి పైరవీలకు తాగలేదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినప్పటికీ నాలుగు నెలలు పార్లమెంటు ఎన్నికలతో గడిచిపోయిందని,ఎనిమిది నెలల్లోనే అనేక కార్యక్రమాలు చేశామని చెప్పారు. తిప్పర్తి జంక్షన్ అభివృద్ధికి తొమ్మిది కోట్లు ఖర్చు చేయనున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి మాట్లాడుతూ రైతు రుణమాఫీలో నల్గొండ జిల్లానే మొదటి స్థానంలో ఉందని తెలిపారు. రైతులు కిసాన్ క్రెడిట్ కార్డులను ఉపయోగించుకోవాలని, త్వరలోనే తిప్పర్తి సహకార బ్యాంకుకు స్థలాన్ని మంజూరు చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,డైరెక్టర్ సంపత్ రెడ్డి,ఆర్ అండ్ బి అధికారులు,ఆర్డిఓ అశోక్ రెడ్డి,తహసిల్దార్,మాజీ జెడ్పిటిసి రామ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# గ్రామసభలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలి

వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలపై ఈ నెల 24 వరకు గ్రామసభల నిర్వహణ గురించి సమీక్షించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాలు అమలకు జనవరి 26న ప్రారంభించిన నేపథ్యంలో ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలను షెడ్యూల్ ప్రకారం కచ్చితంగా సమయపాలన పాటిస్తూ సభలు నిర్వహించాలని అన్నారు. ఎక్కడా ప్రజలకు అసౌకర్యంగా ఉండకూడదని, అధికారులు అందరూ అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని పేర్కొన్నారు. గ్రామ సభలలో ఫ్లెక్సీలు, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని,గ్రామపంచాయతీ కార్యాలయ నోటీసు బోర్డులో అర్హుల జాబితాను ప్రదర్శించాలని అన్నారు. గ్రామసభల్లో వచ్చే దరఖాస్తులను స్వీకరించి రిజిస్టర్ నందు వ్రాయాలని తెలిపారు. గ్రామ సభలకు విస్తృత ప్రచారం చేపట్టాలని, ఒక రోజు ముందుగానే గ్రామాలలో ప్రచారం చేయాలని తెలిపారు. నాలుగు సంక్షేమ పథకాల లబ్ధిదారుల జాబితాను గ్రామ సభల్లో చదివి వినిపించాలని పేర్కొన్నారు. వాటిపై అభ్యంతరాలు ఉంటే దరఖాస్తులు స్వీకరించాలన్నారు. గ్రామసభ ముఖ్య ఉద్దేశం ప్రజలకు స్పష్టంగా వివరించాలని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధ్యతగా వివరించాలని సూచించారు. గ్రామసభల తీర్మాన పత్రాలను సురక్షితంగా ఎంతో జాగ్రత్తగా భద్రపరచాలని తెలిపారు. డేటా ఎంట్రీ కార్యక్రమం జాగ్రత్తగా చేపట్టాలని అధికారులకు సూచించారు. గ్రామసభలు ఉదయం 9 గంటల నుండి ప్రారంభించాలని, రేపు జిల్లాలో 142 గ్రామపంచాయతీలలో , ఐదు మున్సిపాలిటీలలోని 36 వార్డులలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి వివి అప్పారావు, డిపిఓ నారాయణరెడ్డి, డిసిఎస్ఓ రాజేశ్వరరావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఐదు లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

మునగాల, జనవరి 20(జనంసాక్షి):

మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 5 లక్షల రూపాయల నిధులతో మండల పరిధిలోని వెంకట్రాంపురం గ్రామంలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కీత రమేష్ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కీత రమేష్ మాట్లాడుతూ, రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం, కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి సంక్రాంతి కానుకగా 5 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో గ్రామంలో సీ.సీ. రోడ్లు ఇంకా ఎక్కడ అవసరం ఉన్నా పూర్తి చేయడం జరుగుతుందని, అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచాతప్పకుండా అమలు చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ అంటేనే సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందించే పార్టీ అని అన్నారు. సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించిన ఉత్తమ్ దంపతులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కాలే సామెల్, కాంగ్రెస్ పార్టీ మునగాల మండల ప్రధాన కార్యదర్శి జిల్లపల్లి వెంకటేశ్వర్లు, నేలమర్రి గ్రామ శాఖ అధ్యక్షుడు సతీష్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయి, మైలారుశెట్టి సైదయ్య, కోడి నరసయ్య, నాగేశ్వరరావు, మైలారుశెట్టి నరేష్, దొంగరి వీరభద్రం, ఎం సతీష్, రాంబాబు, సుధాకర్, పిచ్చయ్య, రామనర్సు, ప్రసాద్, కృష్ణయ్య, కోటయ్య, దొంగరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.





# నేటినుంచి ప్రజా పాలన గ్రామసభలు

**కనగల్లు జనవరి 20 ( జనంసాక్షి)**

నేటి నుంచి ఈ నెల 24 వరకు ప్రజాపాలన పై గ్రామ సభలు నిర్వహించనున్నట్లు మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు దోరేపల్లి లింగాలగూడెం జంగమయ్య గూడెం ఎం గౌరారం తుర్కపల్లి బాబాసాహెబ్ గూడెం ఎస్ లింగోటం బోయలపల్లి జియడవెల్లి 22న పొనుగోడు రామచంద్రాపురం పర్వతగిరి చెట్ల చెన్నారం రేగట్టి లచ్చు గూడెం ఇస్లాం నగర్ 23న షాపిలాపురం చిన్నమాదారం చర్లగౌరారం ఏమిరెడ్డిగూడెం కనగల్లు పగిడిమర్రి బచ్చన్న గూడెం మారుతినేనిగూడెం 24న కురంపల్లి ధర్వేశిపురం ఇరుగంటిపల్లి అమ్మ గూడెం తేల కంటి గూడెం తిమ్మన్నగూడెం బుడమర్లపల్లి గ్రామాలలో గ్రామసభలు ఉంటాయన్నారు ఈ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను అధికారులకు విన్నవించుకోవాలని పేర్కొన్నారు ఈ సమావేశంలో ఎంపీడీవో సిటి జయరాం తాసిల్దార్ పద్మ మండల వ్యవసాయ అధికారి అమరేందర్ గౌడ్ ఎం పీ ఓ కే సుమలత డిప్యూటీ తాసిల్దార్ పార్వతమ్మ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు



# ఎస్సీ లబ్ధిదారుల కళ్యాణ లక్ష్మి చెక్కులకు మోక్షం ఎప్పుడు..

**ప్రభుత్వం నుండి నిధులు మంజూరైన.. అందని చెక్కులు**

**15 నెలల నుండి ఎదురు చూస్తున్న లబ్ధిదారులు**

**ఇంకా మంజూరు కానీ చెక్కులు.. లబ్ధిదారుల ఆందోళన**

**చండూర్ డివిజన్లో మాత్రమే ఆగడం వెనుక కారణం ఏమిటి?**

**మర్రిగూడ, జనవరి20,( జనంసాక్షి)**

ఎస్సీ లబ్ధిదారుల కళ్యాణ లక్ష్మి చెక్కులకు మోక్షం ఎప్పుడు... చండూర్ డివిజన్లో మాత్రమే ఆగడం వెనక కారణం ఏమిటి?15 నెలల నుండి ఎదురు చూస్తున్న లబ్ధిదారులు, మర్రిగూడ మండలంలో 18 మంది ఎస్సీ లబ్ధిదారులున్నట్లు అంచనా, ప్రభుత్వం నుండి నిధులు మంజూరై నెల రోజులు కావస్తున్న లబ్ధిదారులకు మాత్రం చెక్కులు అందలేదు,ఆడపిల్లకు పెళ్లి చేయాలంటే ఆషామాషీ కాదు. సవాలక్ష ఖర్చులుంటాయి. పేద, మధ్య తరగతి కుటుంబాల్లో ఆడపిల్ల పెళ్లంటే భారమే మరి. అందుకే అలాంటి ఆడపిల్లల తల్లిదండ్రులకు చేదోడువాదోడుగా ఉండేందుకు తెలంగాణ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోంది. అంతా సవ్యంగానే జరుగుతున్నా.. ఇటీవల చెక్కుల పంపిణీలో ఆలస్యం జరుగుతుండటంతో లబ్ధిదారుల్లో నిరాశ మొదలైంది. ప్రభుత్వం నుంచి లక్ష రూపాయలు వస్తే ఆసరాగా ఉంటుందని భావించే తల్లిదండ్రులు చెక్కులు రాక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం తక్షణమే చెక్కులను మంజూరు చేయాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# కంబాలపల్లి రాములు టీచర్ పై జరిగిన దాడి పై ఉపాధ్యాయులు నిరసన..



**నేరేడుచర్ల (జనంసాక్షి):** తుక్కుగూడ జిహెచ్ఎం కంబాలపల్లి రాములు టీచర్ పై జరిగిన మూక దాడిని ఖండిస్తూ నేరేడుచర్ల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన విరామంలో సమయంలో నిరసన తెలిపారు.సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడలో జిహెచ్ఎంగా పనిచేస్తున్న కంబాలపల్లి రాములు పై గత నెల 23 న అయ్యప్ప మాల ధరించినా విద్యార్థి మందలించారని నెపంతో మత సంస్థల ముసుగులో కొంతమంది దుండగులుగా చేరి గుంపులుగా చేరి పాఠశాలపై దాడి చేసి ప్రధానోపాధ్యాయులు రాములు అసభ్య పదజాలంతో దూషిస్తూ సభ్య సమాజం సిగ్గుపడేలా భౌతిక దాడి చేసి రాములు చేత విద్యార్థి కాళ్లు మొక్కించడం జరిగింది ఇట్టి ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా నేటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోనందున రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఉపాధ్యాయ సంఘాలు రాములు కు మద్దతుగా తెలుపుతూ నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, బట్టు మధు, ఉపాధ్యాయులు రషీద్ ఖాన్,జానకి రాములు,శౌరి, కెవి రావు, అన్నపూర్ణ,నరసింహారావు, మాధవి,నాగమణి, హర్రున్, జానయ్య,భానుమతి, వెంకటేశ్వర్లు, వెంకట్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## బొలెరో వాహనం ఢీకొని

# బైక్ పై వెళ్తున్న వ్యక్తి మృతి

**చిట్యాల జనవరి 20 (జనం సాక్షి)**



చిట్యాల మండలం వెలిమినేడు శివారు లోని జాతీయ రహదారి 65 పై జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందడం జరిగింది.ఏలూరు జిల్లా చిల్ల బోయినపల్లి గ్రామానికి చెందిన జువ్వనపుడి విక్రమ్ సంక్రాంతి సెలవులు ముగించుకొని TS 08 KF 1756 నెంబర్ గల తన బైక్‌పై హైదరాబాద్‌కి వెళుతుండగా చిట్యాల మండల వెలిమినెడు గ్రామ పరిధిలోని ఐఓసీ పెట్రోల్ బంక్ ఎదురుగా జాతీయ రహదారి 65 పై AP 07 TJ 0349 నెంబర్ గల బొలెరో వాహనం రాంగ్ రూట్లో వచ్చి బైకును ఢీకొట్టడంతో బైక్ పై ఉన్న విక్రం తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. మృతుని చెల్లెలు జువ్వనపూడి విజయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న దర్యాప్తు చేస్తున్నామని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని తెలిపారు.

# నేటి నుంచి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జాబితా కు గ్రామసభలు

నేరేడుచర్ల (జనంసాక్షి )

రాష్ట్ర ప్రభుత్వం అందించనున్న ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అర్హులైన జాబితా రూపొందించడానికి నేరేడుచర్ల మండలంలో ఈ నెల 21 నుండి వరకు గ్రామసభలు నిర్వహించనున్నట్లు. తహసీల్దార్ సైదులు, ఎంపీడీవో సోమ సుందర్ రెడ్డి తెలిపారు. ఈ నెల 21న దాచారం ,దిర్శించర్ల, పత్తేపురం, పెంచికల్ దిన్న,22 న బోడల్ దీన్నే, బూర్గుల తండా,కల్లూరు, సోమారం, 23 చిల్లెపల్లి,పులగం బండ తండా,24 న బక్కయ్య గూడెం,రోళ్ళవారి గూడెం, ముకుందాపురం, వైకుంటపురం, ఎల్లారం, గ్రామాల్లో ఈ గ్రామసభలో సంబంధిత క్లస్టర్ ఆఫీసర్ ఇందిరమ్మ ఇండ్లు జాబితాను, వ్యవసాయ యోగ్యము కానీ భూములు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, మరియు కొత్త రేషన్ కార్డులు జాబితాలు చదివి వినిపించటం జరుగుతుందని.అర్హులైన వారు జాబితాలు లేనట్లయితే వారి యొక్క అర్జీలను, గ్రామ సభలలో స్వీకరించబడును. వీటిని కూడా పరిగణలో తీసుకొని అర్హత ప్రకారం వారికి సదరు పథకంలో చేర్చడం జరుగుతున్నది.అర్హులైన లబ్ధిదారులు గ్రామసభలు నిర్వహించబడును కావున అందరూ పాల్గొనలని కోరడమైనది.

# ప్రభుత్వ పథకాలు నిరుపేదలకు అందేలా చూడాలి

**గ్రామ సభల్లోనే లబ్ధిదారుల ఎంపిక జరగాలి**

**గుండు వెంకటనర్సు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి**

**మోత్కూర్ జనవరి 21 జనంసాక్షి:**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుండి ఎంపిక చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పథకాలు నిరుపేదలకు అందేలా, గ్రామ సభల్లో రాజకీయాలకు అతీతంగా ఎంపిక చెయ్యాలని, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మోత్కూర్ లో ఆయన పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత కుటుంబ సమగ్ర సర్వే పేరుతో, పూర్తి స్థాయిలో కుటుంబ సర్వే నిర్వహించి, ప్రజా పాలన పేరుతో దరఖాస్తులు స్వీకరించిందని, ఇండ్లు లేనివారు, రేషన్ కార్డులు లేనివారు, భూమిలేని నిరుపేదలు ప్రజా పాలనలో ధరకాస్తు చేసుకున్నారని, వారి పూర్తి సమాచారం ప్రభుత్వం దగ్గర ఉందని, సర్వే ప్రకారం లబ్ధిదారుల ఎంపిక చేయకుండా మరల సర్వే పేరుతో, ధరకాస్తుల పేరుతో ప్రజలను ఎందుకు మోసం చేస్తుంన్నారో, ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. లబ్ధిదారుల ఎంపిక పక్రియ నిరంతరం కొనసాగుతుందని ప్రభుత్వం చెప్పుతుందని, ప్రస్తుతం అర్హులైన వారందరికి ఇవ్వకుండా కొంత మందికే ఇచ్చి, ఫేస్ 1, ఫేస్ 2, అంటూ మాటలతో ప్రజలను మభ్యపెట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో పబ్బం గడుపుకోవాలని తప్ప, పథకాల అమలుకు ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదని విమర్శించ్చారు.

# గ్రామాల అభివృద్ధే లక్ష్యం..

**సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్..**

**దేవాలయం నూతన పాలక వర్గ ప్రమాణ స్వీకారం..**



**చింతపల్లి జనవరి 20 (జనంసాక్షి)**
గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనవత్ బాలునాయక్ అన్నారు. చింతపల్లి మండలం గోడుకొండ్ల (వీటి నగర్) గ్రామంలోనూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనుల శంఖుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై,సీసీ రోడ్డు నిర్మాణ పనులను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శంకుస్థాపన చేశారు.. అనంతరం మదనపురం గ్రామ పరిధిలోని శ్రీ లక్ష్మి నరసింహా స్వామి దేవాలయం నూతన పాలక వర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని,పాలక వర్గ చైర్మన్ మరియు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి,శ్రీ లక్ష్మి నరసింహా స్వామి వారిని దర్శించుకొని, వేద పండితుల చేత ప్రత్యేక పూజలు నిర్వహించారు .. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధియే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే పేదలకు సేవ చేయాలనే సంకల్పంతో ప్రతి గ్రామం నుండి మండల కేంద్రానికి సీసీ రోడ్డు %డ% బీటీ రోడ్లు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి, మాజీ ఎంపీపీలు భవాని పవన్ కుమార్, రవి నాయక్,మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం,మాజి జడ్పీటీసీలు హరి నాయక్, జంగడి నర్సింహా,మాస మంజుల భాస్కర్,వైస్ ఎంపీపీ యాది గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ వెంకటయ్య,మండల నాయకులు దోతి రెడ్డి,నర్షి రెడ్డి,శ్రీనివాస్ యాదవ్,కొండల్ యాదవ్,మాజి సర్పంచులు ముచ్చర్ల యాదగిరి,రవీందర్ గౌడ్,మాజీ ఎంపీటీసీ వెంకట్ నర్సింహా రెడ్డి,ప్రజా ప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన సంఘం అధ్యక్షులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## సాగు చేస్తున్న భూమికి రైతు భరోసా ఇవ్వాలి ప్రజావాణిలో సీపీఐ(ఎం) వినతి

**కారేపల్లి, జనవరి20(జనంసాక్షి) :**
పాస్ బుక్, హక్కు పత్రాలతో సంబంధం లేకుండా పంట సాగు చేస్తున్న ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం కారేపల్లి ప్రజావాణిలో వినతిపత్రం ఇచ్చారు. గిరిజనేతరులు, గిరిజనులు భూమి పట్టాబుక్, హక్కుపత్రాలు లేకుండానే వందలాది ఎకరాలలో పంటలు సాగు చేస్తున్నారని వారికి బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు అందటం లేదని వినతిలో తెలిపారు. ఈసందర్బంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్రలు మాట్లాడుతూ భూమి ఉండి పాస్ బుక్‌లు, హక్కు పత్రాలు లేని రైతుల వివరాలు సర్వే చేసి వారికి రైతు భరోసా ఇవ్వటం న్యాయమన్నారు. పోడు సాగు చేస్తున్న పేదలకు హక్కు కల్పిస్తామని ప్రభుత్వం గిరిజన గిరిజనేతర పేదల పోడును సర్వే చేసిందన్నారు. దాని ఆధారంగా రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదలందరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపచేయాలని కోరారు. అర్హులైన వారందరికి రేషన్ కార్డులు, ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. గ్రామసభలలో రాజకీయ జోక్యం లేకుండా అర్హులను పారదర్శకంగా ఎంపిక జరిగేలా చర్యలు తీసుకోవాలి అధికారులను కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సీపీఐ(ఎం) నాయకులు తలారి దేవప్రకాశ్, ముండ్ల ఏకాంబరం, రేగళ్ల మంగయ్య తదితరలు పాల్గొన్నారు.

## వైరా ఎమ్మెల్యే అయ్యప్ప ప్రసాదం అందజేత

**కారేపల్లి, జనవరి20(జనంసాక్షి) :**
కారేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌ను కలిసి అయ్యప్ప ప్రసాదంను అందజేశారు. ఎస్టీ సెల్ జిల్లా నాయకులు గుగులోత్ భీముడు 26 సార్లు ఆయ్యప్పమాల ధరించి శబరి యాత్ర నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన ప్రసాదంను ఎమ్మెల్యేకు అందజేశారు. భీముడునాయక్‌ను ఎమ్మెల్యే అభినందించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సొసైటీ డైరెక్టర్ బాణోత్ హీరాలాల్, నాయకులు గుగులోత్ బాబు, గుగులోత్ నాగవేణి, దూడ అర్జున్ రావు పాల్గొన్నారు.

## ఆశా ల పాదయాత్రకు మద్దతు ఇవ్వండి - సీఐటీయు

కారేపల్లి, జనవరి20(జనంసాక్షి) : ఆశా వర్కర్ల సమస్యలపై 21వ తేదిన ఖమ్మంలో నిర్వహిస్తున్న పాదయాత్రకు తోటి వైద్య సిబ్బంది మద్దతు ఇవ్వాలని కోరుతూ సీఐటీయు ఆధ్వర్యంలో కారేపల్లి మండల వైద్యాధికారి డాక్టర్ బీ.సురేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్బంగా సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వైద్య సేవలందిస్తున్న ఆశాల జీవనం పట్ల ప్రభుత్వం ఆలోచించాలన్నారు. శ్రమకు తగిన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్ల సమస్యలపై ఖమ్మంలో 10 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహిస్తున్న దానిని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆశ వర్కర్ల యూనియన్ నాయకురాళ్లు ఎల్లైబోయిన రాధ, జంగ కళ్యాణి, సీహెచ్. పుష్పలత, ఆదెర్ల దేవకరుణ, ఎం.కుమారి తదితరులు పాల్గొన్నారు.



## యశోద ఫౌండేషన్ సేవా సమితి సేవలు ప్రశంసనీయం

### భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

**భద్రాచలం జనవరి 20 (జనం సాక్షి):**
స్థానిక పరివర్తన యశోద ఫౌండేషన్ సేవ సమితి కార్యాలయం నందు మొదటి వార్షికోత్సవం సందర్భంగా వికలాంగులకు వృద్ధులకు పేదలకు బియ్యం పంపిణీ,అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొనడం జరిగింది. ముందుగా పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి అధ్యక్షులు కొమ్మ గిరి వెంకటేశ్వర్లు 55 వ పుట్టినరోజు మరియు సేవా సమితి మొదటి వారి కోసం సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి వికలాంగులకు వృద్ధులకు పేదలకు బియ్యం పంపిణీ, అన్నదానం చేయడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమానికి సభాధ్యక్షులుగా సేవాసమితి అధ్యక్షులు కొమ్మ గిరి వెంకటేశ్వర్లు వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, డాక్టర్ భాను ప్రసాద్ మాట్లాడుతూ.... పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి వికలాంగులకు పేదలకు చేస్తున్న సేవ అభినందనీయమని, పేదల కోసం సేవాసమితి చేస్తున్న సేవలు కష్టంతో కూడుకున్నవని, కష్టాన్ని కూడా సంతోషంగా అందరికీ తమకున్న దాంట్లో పంచిపెట్టడం ప్రతి ఒక్కరికి ఆదర్శమని అన్నారు. సేవా సమితి చేస్తున్నటువంటి ప్రతి కార్యక్రమానికి ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రమాకాంత్ వెంకట్ రెడ్డి జిందా రాజీవ్ శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసరావు మరియు ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు అలవాల రాజా పెరియార్, జిల్లా సీనియర్ నాయకులు కొప్పుల తిరుపతి మాదిగ,పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి సభ్యులు మానవ హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టా శ్రీనివాసరావు వాల్మీకి, అన్నదాత అప్పనదాసు బాబు, మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత, ఎంఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు కొప్పుల నాగమణి, మర్మం చిట్టిబాబు మారం ఈశ్వర్ రెడ్డి, జాన్ కుమార్, కోట ప్రభాకర్, కుమార్, రమాదేవి, రాణి, అప్పారావు, మేడ్చల్ లక్ష్మణ్ కొమ్మ గిరి నిహాల్ తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుంచి ప్రారంభం కానున్న గ్రామ సభలు..

- ◆ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామ సభల నిర్వహణ
- ◆ఈనెల 26న రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించనున్నా కొత్త పథకాలు..
- ◆రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలు అమలు..

**మణుగూరు, జనవరి 20 (జనం సాక్షి):**
పేద ప్రజల కోసం ప్రభుత్వం మరో నాలుగు కొత్త పథకాలు ఈ నెల 26 న ప్రారంభించేందుకు సిద్ధమైందని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సోమవారం మణుగూరు మండలంలోని ప్రజా భవన్ కార్యాలయంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఈ నెల 21 నుంచి 24 వరకు గ్రామసభలు నిర్వహించనున్నారు. ఈ గ్రామ సభలో లబ్ధిదారుల ఎంపిక జరగనుంది ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని వారు గ్రామసభలో చేసుకొనే అవకాశం కల్పించారు. ఒకవేళ గ్రామ సభలో కుదరకపోతే సంబంధిత అధికారులతో ఈ ప్రక్రియ కొనసాగుతుంది. ఈనెల 26న నాలుగు కొత్త పథకాలైన రైతు భరోసా పంట పెట్టుబడి సాయం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను అమలు చేయనున్నారు. ఈ నేపథ్యంలో వీటికి సంబంధించి లబ్ధిదారుల జాబితా తయారీకి ప్రభుత్వం క్షేత్రస్థాయిలో సర్వే పూర్తి చేసింది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద రైతు కూలీలకు ఏడాది రూ.12 వేల ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం అందించనుంది. అలాగే ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని లబ్ధిదారులకు పలు విడతల్లో ఎస్సీ ఎస్టీ బీసీ వారికి రూ.6 లక్షలు ఇవ్వనుంది. అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డుల తో పాటు రేషన్ కార్డులో సవరణ చేయనున్నారు. ఈ పథకాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అన్నారు. ఎవరు అధైర్య పడొద్దు రానీ వారికి గ్రామ సభలో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈనెల 26న రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు పథకాలను ప్రారంభించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల ,పట్టణ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి లో జాతీయ ఆరోగ్య మిషన్ కళాజాత

కారేపల్లి, జనవరి20(జనంసాక్షి) :
కారేపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఖమ్మం జాతీయ ఆరోగ్య మిషన్ ఎన్.హెచ్.ఎం కళాజాత కార్యక్రమం కారేపల్లి లో సోమవారం నిర్వహించారు. సతీష్ కళాబృందం వారిచే ఆరోగ్యాల పట్ల కళారూపాలు ద్వారా ఆటపాటలతో ఆరోగ్యలపై అవగాహన కల్పించారు . గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు హెచ్ఐవి పట్ల నిర్మూలన కొరకు పరిసరాల పరిశుభ్రత బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. టీబీ, సుఖ వ్యాధులు, బిపి షుగర్ వ్యాధులకు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందిదని వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించి సీజనల్ అంటూ వ్యాధులు ప్రబలకుండా కాపాడుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి హెల్త్ సూపర్వైజర్ సూర్యం , ఏఎన్ఎం చందన, ఏఎన్ఎం అనిత కుమారి, కళ్యాణి ,దేవకరణ ఆదర్ల శంకర్ ,కళాకారులు పాతకోటి నరసింహారావు, గుంటి గురవయ్య, బొడ్డు నాగేశ్వరరావు, కొమ్ము రమా, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

